ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం | 18-03-2026 | పేజీలు : 16

## జిల్లాలో గ్యాస్ కొరత లేదు



### జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

కడప,మార్చి17:( విజన్ ఆంధ్ర) గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు సంభందిత అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి డా.నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే సంభందిత డివిజనల్ అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు.

2 పేజీలో...

### రైతు భరోసాకు
## దరఖాస్తు చేసుకోండి

### -యాసాంగి 2025-26 కోసం

మల్హార్ మార్చి 17 విజన్ ఆంధ్ర : 28-02-2026 తేదీ లోపు కొత్తగా పట్టాలు పొంది పట్టా దారు పాస్ పుస్తకాలు, డిజిటల్ సైన్ అయిన రైతులు ఈ నెల 25 (25/03/2026) లోపు తమ బ్యాంకు అకౌంట్ వివరాలను రైతు భరోసా పోర్టుల్లోన మోదుకై దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి బోల్లపల్లి శ్రీజ అన్నారు. రైతు భరోసా పథకం కోసం కొత్తగా దరఖాస్తు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచించిన ఫారం, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారులకు అందచేయాల్సిందిగా తెలుపారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సింగరేణి గనుల వద్ద ఏఐటీయూసీ ధర్నాలు



### - కార్మిక సమస్యల పరిష్కారం డిమాండ్

5 పేజీలో...

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలి



### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

13 పేజీలో...

# దారి ఉన్నా బస్సు లేదు





16 పేజీలో...

### కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి
## రూ.18.25 కోట్ల నిధులు మంజూరు

### →పట్టణ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ మార్చి 16: (విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.18.25 కోట్ల నిధులను మంజూరు చేసింది. పట్టణ అభివృద్ధికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పన బలోపేతం, ప్రజా అవసరాల దృష్ట్యా ఈ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణంలోని అంబేద్కర్, గాంధీ, అల్లూరి సీతారామరాజు విగ్రహాల జంక్షన్‌ల అభివృద్ధికి రూ.15 లక్షలు, చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.6.50 కోట్లు, కొల్లాపూర్ మినీ స్టేడియం అప్‌గ్రేడేషన్‌కు రూ.5.50 కోట్లు, ఖాదర్ పాషా దర్గా అభివృద్ధికి రూ.4.70 కోట్లు, ఆర్డీవో కార్యాలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయిస్తూ పరిపాలపరమైయన అనుమతులు ఇచ్చింది.స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక కృషితో ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదం పొందినట్లు అధికారులు తెలిపారు.ఈ పనులు పూర్తయితే కొల్లాపూర్ పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. జంక్షన్ల అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ, స్టేడియం అభివృద్ధి పనులతో కొల్లాపూర్ పట్టణం కొత్త రూపు సంతరించుకోనుంది.

### జిల్లా ఎస్పీ నరసింహ
## ఆకస్మిక తనిఖీ



- →ఫిర్యాదులు, కేసులు పెడింగ్ ఉంచకుండా పని చేయాలి
- →ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక
- →రంజాన్, ఉగాది పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సవాలు కలిసిమెలిసి జరుపుకోవాలి
- →సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.

4 పేజీలో...

# ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా గైని మురళి మోహన్

## భైంసాలో అభినందనలు



భైంసా ‘ మార్చ్ 17:విజన్ ఆంధ్ర :భైంసా, ముధోల్ మండలం కారేగం గ్రామానికి చెందిన గైని మురళి మోహన్ జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లె నారాయణ పాటిల్ మాట్లాడుతూ, మురళి మోహన్ రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఆయన ముందుండాలని సూచించారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన సేవలు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని మురళి మోహన్‌కు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

## హుస్నాబాద్ అక్కన్నపేట బీజేపీ అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 17 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మంగళవారం రోజున బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని,అర్హులైన వారికీ నూతన పింఛన్లు మంజూరు చేయడం లేదని,ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం ఎకరాకు 6000 రుపాయలు వేస్తామని చెప్పి మూడు విడతల పైసలు ఎగ్గొట్టి రైతులను మోసం చేసినారన్నారు. ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగందని,కానీ వాటిలో ఏ ఒకక హామీ కూడా ఇప్పటివరకు పూరిగా అమలు కాలేదన్నారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆ సమస్యల పరిష్కారం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఇచ్చిన హామీలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆదాయం మరియు కుల ధృవీకరణ నివాస పత్రాలు జారీలో తీవ్ర జాప్యం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొమ్మగాని సతీష్, కుంట మల్లయ్య, బూతగడ్డపు బాలరాజ్, కన్నె శంకర్, భాషవేణి వెంకటేష్, రత్నాకర్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట మండలంలో... సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల దాటిన ఇంతవరకు ఏ హామీ అమలు చేయడం లేదని, వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సకాలంలో రైతుబంధు వేయాలని, గత యాసంగి కాలంలో సన్నాల్లకు ఇస్తామన్న 500 బోనాల ఇవ్వాలని,ఈ సీజన్లో రైతుల నష్ట జరగకుండా రైతులకు నష్టపర్యాలు చేయడంతో పాటు అసలు బీమా పథకం అమలు చేయాలని. రైతులకు 12 వేల రూపాయలు ఇస్తామన్న వాటిని తక్షణమే అందజేయాలని,మహిళలకు 2500 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నకంటి నరేష్ జనగామ వేణుగోపాలరావు చెరుకు సంపత్ మడక రవికుమార్ తోట స్వరూప ఇరుగు దిండ్ల రాజ్ కుమార్ మోహన్ నాయక్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు

## జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్.పి.జి. నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపడుతామని తెలిపారు.

జిల్లాలో గృహ అవసరాల వినియోగ గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 25/45 రోజులు (పట్టణ/గ్రామీణ వినియోగదారులు) గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు.

అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21 ఖస్త్ర) వాణిజ్యఅవసరాల కోసం తరలించిన/ వినియోగించిన అట్టి వారిపై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంప్రదించవలసిన అధికారులు

జిల్లా స్థాయికలెక్టర్ కంట్రోల్ రూమ్ 08562-246344

కడప డివిజన్

రోహిత్, సీనియర్ అసిస్టెంట్, ఆర్‌డీవో కార్యాలయం 9966225191,బద్వేల్ డివిజన్ ఖాజా, జుణవీ, ఆర్‌డీవో కార్యాలయం 8978089263

జమ్మలమడుగు డివిజన్

ప్రసన్నకుమార్, కంప్యూటర్ ఆపరేటర్ 9502836762

పులివెందుల డివిజన్

సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ -- 9963464408

రాజంపేట డివిజన్

హరిత, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ 7288840563

ఈ సమావేశంలో డిఎస్ఓ రఘురాం, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా తెచ్చిన తంటా..రైతుల కళ్ళల్లో ఆగ్రహాల మంట..

### - ఫర్టిలైజర్ షాపు యజమాని దాడి చేసాడని రైతు ఆరోపణ
### - విచారణ జరిపి చర్యలు తీస్కుంటామన్నా ఏడిఏ బాబు నాయక్

కుకునూరుపల్లి, మార్చి 17 విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండల కేంద్రంలో యూరియా కోసం వచ్చిన తనపై ఫర్టిలైజర్ షాపు యజమాని దాడి చేసినట్లు కొడకండ్ల గ్రామానికి చెందిన రైతు పుల్ల కిష్టయ్య ఆరోపించారు. సోమవారం యూరియా కోసం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శివ ఫర్టిలైజర్ షాపుకి వచ్చిన పుల్ల కిష్టయ్య అనే రైతు తాను ఆన్లైన్ లో బుక్ చేసుకున్న మూడు యూరియా సంచులు ఇవ్వాలని షాపు యజమానిని కోరినట్లు తెలిపాడు. అయితే ఇతర గుళికలు, వేరె మందులు కూడా తీసుకోవాలని షాపు యజమాని తెలిపినట్లు అయితే దానికి తను ఒప్పుకోకపోవడంతో షాపు యజమాని దాడి చేసినట్లు, దాడిలో తన చేయి విరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై పుల్ల కిష్టయ్య కుకునూరుపల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ రైతు పై దాడి అంశం పట్ల విచారణ జరిపి షాపు లైసెన్సు రద్దు చేస్తామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. యూరియా కోసం వచ్చిన రైతులను ఫర్టిలైజర్ షాపు వాళ్లు ఇబ్బంది పెట్టొద్దని, వాళ్లకు అవసరం లేని మందులు కొనాలని బలవంతంగా ఇబ్బంది పెడితే కఠిన చర్యలుంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతు ప్రభుత్వం నిర్ణయం చేసిన ధర కంటే అధిక ధరలకు యూరియాను అమ్ముతూ ఆగ్రోస్ సంస్థల వాళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రతీసారి ఇలానే ప్రవర్తిస్తున్నానరని ఆరోపణలు చేశారు.

# సిరిపురలో మహిళలకు మొబైల్ హెల్త్ క్యాంపు

## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్

నర్సాపూర్ 17మార్చ్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని అత్నూర మండల్ సిర్పూర్ గ్రామంలో మంగళవారం నాడు మహిళలకు మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకి రొమ్ము క్యాన్సర్ పైన అవగాహన కల్పిస్తూ వైద్య పరీక్షలు మామోగ్రఫీ అల్ట్రా సౌండ్  స్కానింగ్ చేయడం జరిగింది. రొమ్ము క్యాన్సర్ సూచనలు కనిపించిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ సమస్య ఎక్కువగా ఉండి తక్కువ అవగాహనతో ఆలస్యంగా గుర్తించి రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు ఈ క్యాన్సర్ రావడానికి మహిళలు మాత్రమే క్యాన్సర్ నిరోధక రొమ్ము క్యాన్సర్ అంటే రొమ్ము కణాల్లో నియంత్రణ లేని పెరుగుదల ముందుగా గుర్తించకపోతే క్యాన్సర్ వ్యాప్తి చెందుతుంది మహిళలు ఎక్కువ ప్రమాదంలో ఎప్పుడూ ఉంటారు వైరస్ దశలవారీగా ప్రమాద కారణాలు చిన్న వయసు కుటుంబంలో ఎవరికైనా ఉంటే ప్రసవ అనంతరం ఆరు ముండ్ల మార్పు అతిక ప్రమాదకాలం 30 ఏళ్లు పైబడి 50 సంవత్సరాల తర్వాత వయసు పెరుగుతున్న కొద్దీ ప్రమాదం పెరుగుతుంది జీవనశైలి అధిక బరువు పొగ తాగడం




తక్కువ శారీరక చలనం పై కారణాలవల్ల రొమ్ము క్యాన్సర్ వ్యాప్తి చెందుతుంది రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి స్కానింగ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మొబైల్ హెల్త్ క్యాంపు డాక్టర్స్ మరియు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొనడం జరిగింది

## గ్యారంటీల అమలుపై లక్ష్మణ్ గౌడ్ ఫైర్...

### నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం హెచ్చరిక

ములుగు, మార్చి 17, 2026 -- విజన్ ఆంధ్ర: ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ములుగు మండల నాయకులు ఎమ్మార్వో రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా కాలయాపన చేయడం దురదృష్టకరమని, ఇది ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం వెంటనే మేల్కొని ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ములుగు మండలం నుంచే ఆందోళనలకు శ్రీకారం చుట్టి, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ఆనంద్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, యువ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, వార్డ్ సభ్యుడు ఎలిగేటి నాగరాజు, సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి, సుదర్శన్, ఎల్. నాగేష్, స్వామి, నిశాంత్, కరణ్, శ్రీను, మల్లేష్, బన్నీ, ఆకాష్, హనుమాన్, శ్రీను గౌడ్, ఆంజనేయులు గౌడ్, వేణుగోపాల్, దేవేందర్, దినేష్, సుధాకర్, అభిలాష్, ప్రకాష్, రాజు, నరేష్, సిహెచ్ స్వామి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో పుట్టి అదే మట్టికి జీవం పోస్తున్న రైతు కాముని కంతల రాములు

ములుగు 11 మార్చి 2026 (విజన్ ఆంధ్ర): ప్రజల కోసం ఎన్నో సంవత్సరాలు రాజకీయాల్లో పనిచేసిన కాముని కంతల రాములు అధికారాన్ని పక్కన పెట్టి రైతు జీవితాన్ని ఎంచుకున్నారు. చిన్ననాటి నుంచే రైతు కుటుంబంలో పెరిగిన ఆయనకు మట్టితో ఉన్న అనుబంధం ఎప్పుడూ తగ్గలేదు. ఎండైనా, వానైనా పొలంలో కష్టపడుతూ రైతు జీవితం ఎంత కష్టం, ఎంత గొప్పదో స్వయంగా అనుభవిస్తున్నారు. ఆకలితో ఉన్న మనిషికి ఒక ముద్ద అన్నం ఎంత అవసరమో తెలుసుకుని... ప్రజల కోసం పోరాడిన నాయకుడు, ఇప్పుడు అదే ప్రజల కోసం అన్నం పండించే రైతుగా మారారు. మట్టిలో పుట్టి... అదే మట్టికి జీవం పోస్తున్న ఆయన ప్రయాణం రైతుల గౌరవాన్ని, రైతు కష్టానికి ఉన్న విలువను అందరికీ గుర్తు చేస్తోంది.

## అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే రోజు ఆరు సాధారణ కాన్పులు

అలంపూర్ మార్చి 17 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి. చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరు సాధారణ కాన్పులను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీలకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే ఆదేశాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల సలహాల సూచనల మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ విషయం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగన్న వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు. జిల్లాలోనే ఎన్నోసార్లు ముందుండి అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు.



## గతంలో పశు అంగడి కొరకు కొన్న స్థలం ఏమైంది

### బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 17 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ అంగడి కొరకు కొన్న రెండెకరాల భూమి ఏమైందని బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో అంగడి కొరకు 2017-18 సంవత్సరంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దాదాపు పది లక్షల రూపాయలతో రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసేందుకు సదరు వ్యక్తికి ఇవ్వడం జరిగిందని,ఇప్పటికీ ఇద్దరు చైర్మన్లు మారిన మున్సిపాలిటీకి సదరు భూమి రిజిస్ట్రేషన్ కాలేదన్నారు. ఆ డబ్బులు ఏమైనట్టు మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. అంగడి నిర్వహించే ప్రదేశంలో చుట్టూ ఫెన్సింగ్ చేయవలసి ఉన్న అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. అంగడి తీసుకున్న కాంట్రాక్టర్లకు ప్రతి వారం ఇరవై వేల వరకు నష్టం జరుగుతున్నట్లు అంచనా ఉందన్నారు. గోవధ నిషేధ చట్టం ప్రకారం ఆరోగ్యకరమైన ఆవులను,ఎద్దులను కటిక వ్యాపారస్తులు కొనుగోలు చేయరాదని,ఉన్న గోవధ నిషేధ చట్టమును, హిందువుల ఆత్మ గౌరవంను తీవ్రంగా దెబ్బతీస్తున్నారన్నారు. పట్టణ ఆదాయం కొరకు హిందువులు ఆరాధించే పవిత్రమైన ఆవులను ఎద్దులను లేగలను దూడలను పశువధశాలకు తరలించడం జరుగుతుందన్నారు. శుక్రవారం జరిగే అంగడి వేలం పాటలో ఆవుల ఎద్దుల కొనుగోలు విషయంలో నిషేధం అమలు చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు ఎలగందుల శంకర్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ బహూకరణ అభినందనీయం

### సర్పంచ్ వట్టికూటి నాగయ్య

చిలుకూరు మార్చి 17 :( విజన్ ఆంధ్ర) : బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వేర్ బ్యాక్ యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ బ్రాంచ్ మేనేజర్ పి రాజు అలాగే చల్లా నటరాజన్ మెడికల్ షాప్ వారు పేద ప్రజల పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ పాఠశాలకు బహూకరించడం అభినందనీయమని బేతవోలు గ్రామ సర్పంచ్ వట్టికూటి నాగయ్య ప్రశంసించారు. ఆయన చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు ఎం గురవయ్య కు అందించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఎంత సంపాదించిన మూలాలను మర్చిపోకుండా పేద ప్రజలకు సేవ చేయాలని ఆలోచన రావడం చాలా గొప్ప విషయం అన్నారు. అలాగే ఈ సంస్థల ద్వారా గ్రామ అభివృద్ధి కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ రాజు, చెల్లా నటరాజులను పూలమాలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విలేకరి గొళ్ళ నరేష్ మృతి

అనంతగిరి మార్చి 17 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన అనంతగిరి మండల ప్రజా జ్యోతి విలేకరి గొళ్ళ నరేష్ (40) తెల్లవారు జామున మృతి చెందారు. దీర్ఘకాలంగా విలేకరిగా పనిచేస్తున్న ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం సుమారు5 గంటలకు మృతి చెందినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు పలువురు రిపోర్టర్లు నరేష్ మృత దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నరేష్ పేదల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. బుదవారం మధ్యాహ్నం అమీనాబాద్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.



## బాధితులకు తోడుగా నిలుస్తాం..

### - అన్యాయాలపై వెనక్కి తగ్గేది లేదు: గడ్డం ఝాన్సీ

చేవెళ్ల,మార్చి 17 (విజన్ ఆంధ్ర):అన్యాయానికి గురైన బాధితులకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమని, ప్రతి ఒక్కరూ చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకురాలు గడ్డం ఝాన్సీ తెలిపారు. ఇటీవల దాడికి గురైన దళిత జర్నలిస్టు శివగళ్ల శేఖర్ నివాసాన్ని మంగళవారం హైదరాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ బుజ్జిబాయ్‌తో కలిసి సందర్శించి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దళితులపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కేసుల విషయంలో పోలీసులు, స్థానిక నాయకులు లేదా ఇతరుల నుంచి ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితుల్లోనూ చట్టంపై విశ్వాసంతో పోరాటం కొనసాగించాలని సూచించారు. నిందితులు డబ్బు ఆశ చూపిస్తూ కేసులను దారి మళ్లించే ప్రయత్నం చేస్తారని, అలాంటి ప్రలోభాలకు లొంగకూడదని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అందించే చట్టపరమైన ఆర్థిక సహాయం గురించి కూడా అవగాహన కల్పించారు. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు అవసరమైతే ఉద్యమాన్ని వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. బాధితులకు దళిత స్త్రీ శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా న్యాయపోరాటం కొనసాగించాలని భరోసా ఇచ్చారు.



# లకుడారం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..

## - మెనూ విషయం లో హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

కుకునూరుపల్లి, మార్చి 17, విజన్ ఆంధ్ర : శ్రద్ధతో చదివి పదవ తరగతి పరీక్షలు చక్కగా రాయాలని సిద్దిపేట కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని లకుడారం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒంటి పూట బదులు కావడంతో విద్యార్థులకు ఎలాంటి భోజనం అందిస్తున్నారని వారు హెచ్ఎం ను ఆరా తీశారు. అన్నం, సాంబారు, కూర పెట్టినట్లు హెచ్ఎం తెలిపారు. పిల్లల్ని అడగగా అన్నం, సాంబారు మాత్రమే పెట్టారని విద్యార్థులు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను పాటించకకుంటే కఠిన చర్యలుంటాయని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు.

# పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



అనంతగిరి, మార్చి 17(విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలంలోని బొజ్జగూడెం తండాలో జిల్లా పశుగణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోతు నీలబాయి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పశువులకు సీజన్ వారీగా టీకాలు వేయించాలన్నారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న మందులను, టీకాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా నాగమణి రవి, గ్రామ పెద్దలు, సూపర్ వైజర్ సైదులు, ఎల్ ఎస్ ఏ శరత్, గోపాల మిత్రులు నజీర్, రవీందర్,గోపాల్ రావు, సరిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జామే మస్జిద్ కు ఏసీ రిఫ్రిజిరేటర్ బహుకరణ

కారేపల్లి, మార్చ్ 17(విజన్ ఆంధ్ర) : తండ్రి జ్ఞాపకార్థం కారేపల్లి జామే మస్జిద్ కు ఏసీ రిఫ్రిజిరేటర్ బహుకరణగా మంగళవారం అందజేశారు.రైల్వే ఎంప్లాయ్ షేక్ సర్దార్ జ్ఞాపకార్థం సుమారు 60 వేల రూపాయల విలువగల ఏసి రిఫ్రిజిరేటర్ వారి కుమారులు షేక్ సద్దాం ఆజాం మస్జిద్ కు బహుకరణగా అందజేశారు.రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఉపయోగకరంగా ఉంటుందని షేక్ సద్దాం ఆజంలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ,షేక్అబ్దుల్ మతిన్,యాకుబ్ పాషా,షేక్ జహీర్,షేక్ జావీద్, మొహమ్మద్ రెహమాన్, ఫిరోజ్ (బాబి) షేక్ రియాజ్,షేక్ జాఫర్, మహబూబ్ పాషా,షేక్ యాకుబ్,ఇస్మాయిల్,అతీక్ పాల్గొన్నారు.



# విద్యార్థినిలకు కంటి అద్దాల పంపిణీ

నస్పూర్, మార్చి 17 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ కేజీబీవీ పాఠశాల (కళాశాల) లో 56 మంది విద్యార్థినిలకు మంగళవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ పుట్ట యశోద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేజీబీవీ నస్పూర్ పాఠశాలలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు స్క్రీనింగ్ చేసిన తర్వాత వారిలో 56 మంది విద్యార్థినిలకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది. కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దూరదృష్టి తో చాలామంది లోపంతో ఉన్నందున వారికి తగు జాగ్రత్తలు తీసుకొనడం పోషకాహారాలు తీసుకొనడం విటమిన్ ఏ కు సంబంధించిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు తినడం ద్వారా విటమిన్ ఏ సమృద్ధిగా లభిస్తుందని కంటికి సంబంధించిన చిన్న చిన్న వ్యాధులను దూరం చేసుకోవచ్చునని ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ అంధత్వ నివారణ, ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో ద్వారా జిల్లాకు 165 మంది పిల్లలకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్లు రాకుండా నిరోధించే బాలికలకు ఇచ్చే హెచ్పీవీ



వ్యాక్సినేషన్, రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారాలు, వైద్యులు ఇచ్చే మందులను సక్రమంగా వాడడం కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం చిన్న చిన్న వ్యాధులకు తక్షణమే స్పందించి మందులు తీసుకొనడం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక, నస్పూర్ తాసిల్దార్ సంతోష్, వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ హరిప్రియ, ఆర్ బి ఎస్ కే వైద్యులు, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ పద్మ, మార్త సునీల్, కంటికి సంబంధించిన జిల్లా నోడల్ అధికారి శంకర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# కొలిక్కిరాని భూ నిర్వాసితుల పరిహారం చెల్లింపు

**రైల్వే లైన్ భూసేకరణ పై జేసీతో సమావేశం**

**ఎకరానికి రూ.91లక్షలు,గజానికి రూ.20 వేలు కోరిన బాధితులు...**

**ఎకరానికి రూ.18 లక్షలు,గజానికి రూ.6300 ఇస్తామన్న అధికారులు...**

కారేపల్లి,మార్చ్ 17(విజన్ ఆంధ్ర) : డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు కోరిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు.వ్యవసాయ భూమికి ఎకరానికి 91 లక్షల చొప్పున,ఇళ్ల స్థలాలకు గజానికి 20వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు.ఆ రేటు సాధ్యపడదని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయ భూమికి ఎకరానికి 18 లక్షల రూపాయలు,ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6300 చెల్లిస్తామని స్పష్టం చేశారు.నిర్మించిన ఇళ్ల విషయంలో మునీర్ అనే



బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు.నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు.మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు.రైతులు,ఇళ్ళు కోల్పోయిన వారు కోరిన విధంగా పరిహారాన్ని చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి సర్పంచ్ మేదరి ప్రతాప్(టోనీ )ఆధ్వర్యంలో జేసీ శ్రీనివాసరెడ్డికి నిర్వాసితులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సమావేశంలో సింగరేణి తహసిల్దార్ రమేష్,రైల్వే జేఈ శ్రీకాంత్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ జగదీష్,జీపీవో బంపర్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ నరసింహ ఆకస్మిక తనిఖీ

**-ఫిర్యాదులు, కేసులు పెడింగ్ ఉంచకుండా పని చేయాలి.**

**-టాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక.**

**-రంజాన్, ఉగాది పండుగ సందర్బంగా ప్రజలు ఉత్సవాలు కలిసిమెలిసి జరుపుకోవాలి.**

**-సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.**

కోదాడ, మార్చి 17 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని పోలీస్ స్టేషన్లో తనిఖీలు భాగంగా మంగళ వారం జిల్లా ఎస్పీ నర్సింహ కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనకి చేశారు.తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నందు నిర్వహిస్తున్న రికార్డ్స్, ఫిర్యాదుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, కమ్యూనిటీ కార్యక్రమాలు, సీసీ కెమెరాల నిర్వహణ ను అయన పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను, పెండింగ్ ఫైల్స్ పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డ్ నిర్వహణ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ట్రాఫిక్ పునరుద్ధరణ అంశాల గురించి పట్టణ పోలీసులకు, ట్రాఫిక్ పోలీసులకు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై వేగంగా స్పందించి వారికి భరోసా కల్పించాలని కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వేగంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పని చేయాలని అన్నారు. ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రత పట్ల, సైబర్ మోసాల పట్ల, సామాజిక భద్రత పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నిర్వహణ అవతరణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రజలకు వాహనదారులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపాలిటీ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపార నిర్వహకులు రోడ్లపై వస్తువులు పెట్టి అమ్మకూడదని రోడ్లను ఆక్రమించడం మూలంగా వాహనాలకు సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. రంజాన్,దసరా పర్వదినాలు ఒకేసారి వస్తున్నందున ప్రజలు ఒకరికొకరు సోదరా భావంతో ఉంటూ మతాలకతీతంగా ఉత్సవాలను కలిసి మెలిసి జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రతలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుంది అన్నారు.అయన వెంట కోదాడ డివిజన్ డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ లు సుధీర్, చిన్న మాల్సూర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజి రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## వడగళ్ల వర్షానికి వరి, మొక్కజొన్న పంటలు నేలమట్టం

### రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు గుగులోతు రాంబాబు వినతి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 17 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి వరి మొక్కజొన్న పంట మొత్తం పంటలు నేల ముట్టమయ్యాయని మామిడికాయలు నేల రాలాయని రైతులు వాపోయారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన వడగళ్ళ వర్షానికి పెద్ద తండ గ్రామపంచాయతీలో గల రైతుల,మొక్కజొన్న పంట నేలమట్టమైనవి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. అక్కన్నపేట మండలంలో సోమవారం రాత్రి ఉరుములతో మెరుపులతో ఈదురుగాడుపులతో మొక్కజొన్న చేను పూర్తిగా నేలమట్టమైనదని రైతులు కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో ఈదురు గాడుపులతో నష్టపోవడం జరిగిందని గుగులోతు దేవేందర్,గుగులోతు భాను నాయక్ తెలిపారు. మామిడి తోట ఈదురుగాలులతో పుత, పిందెలు రాలిపోవడం జరిగిందని వెంటనే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు.

## రైతులకు పార్మర్ కిట్లు పంపిణి చేసిన సర్పంచ్ లక్ష్మన్, ఏవో యాకన్నా

గాదిగూడ,మార్చి17 (విజన్ ఆంధ్ర) జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం కింద ఉమ్మడి గాదిగూడ మండల కేంద్రంలోని లోకారి (కే) క్లస్టర్లలోనీ పరస్వాడా(కే) ధాబా(బి) గ్రామాల రైతులకు మంగళవారం ఫార్మర్ కిట్లను సర్పంచ్ మారుస్కోలా లక్ష్మన్ పంపిణి చేశారు.'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు లోకారి కే రైతువేదిక కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. మండల కేంద్రంలోని మిగతా ప్రాంతాల్లో రైతులకు ప్రజా ప్రతినిధులు కిట్లను పంపిణీ చేస్తారన్నారని అన్నారు. ప్రతి క్లస్టర్కు 125 మంది రైతులకు ఫార్మర్ కిట్లను పంపిణీ చేస్తామని ఏవో యాకన్నా వెల్లడించారు. ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్,క్షేత్ర దర్శిని,గుర్తింపు కార్డు,ప్రత్యేక క్యాలండర్,చిన్న ప్యాకెట్ డైరీ తదితర వస్తువులు ఉంటాయి అన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి క్లస్టర్‌కు ఇద్దరు కృషి సఖి (రైతు)లను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వారి ద్వారా



ప్రతి క్లస్టర్‌లోని 125 మంది రైతులకు సేంద్రీయ సాగుపై అవగాహన కల్పిస్తామమని ఏవో యాకన్నా తెలిపారు. ఈ నెల 22 నుంచి రైతులకు యాసంగి సీజన్ రైతు భరోసా నిధులను బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో లు యోగీరాజ్, కొండిబారావ్,మెస్రం శ్యాంరావ్,రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల వద్ద ఏఐటీయూసీ ధర్నాలు

### - కార్మిక సమస్యల పరిష్కారం డిమాండ్

బెల్లంపల్లి, మార్చి 17 విజన్ ఆంధ్ర : సింగరేణి పరిధిలోని బెల్లంపల్లి శాంతిగని మైన్, కాసిపేట–1, కాసిపేట–2 గనుల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నాలు నిర్వహించారు.

శాంతిగని మైన్ వద్ద మంతెన రమేష్ అధ్యక్షతన నిర్వహించిన 'సేవ్ సింగరేణి' ధర్నాలో ముఖ్య అతిథిగా చిప్ప నర్సయ్యా పాల్గొని, బకాయిల విడుదల, మెడికల్ సౌకర్యాలు, హెచ్ఆర్ఏ, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలపై డిమాండ్ చేశారు.

కాసిపేట–1 గనిలో బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి గని మేనేజర్‌కు మెమోరాండం అందజేశారు. కాసిపేట–2 గనిలో కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ఒప్పందాల అమలు, ఉత్పత్తి పెంపు, సంక్షేమం, నియామకాలపై చర్యలు కోరారు.

మార్చి 18 నుంచి "సేవ్ సింగరేణి" ప్రచార జాత శ్రీరాంపూర్ నుంచి ప్రారంభమవుతుందని, ఈ జాతను కోననేని సాంబశివరావు, వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితర నాయకులు ప్రారంభించనున్నారని తెలిపారు. జాత ద్వారా కార్మికులను చైతన్యం చేస్తూ అన్ని ఏరియాల్లో ప్రచారం నిర్వహించనున్నారు.

ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి ధర్నా కార్యక్రమం జరుగనున్నందున కార్మికులందరూ భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## హామీలన్నీ అమలు చేయాలి

### : భాజపా మండల నాయకులు

సారంగాపూర్, మర్చి 17( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో నాయబ్ తహసీల్దార్ రవీందర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు కాల్వ నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలను, 420 హామీలకు ఈ బడ్జెట్ లోనైనా నిధులు కేటాయించాలని అదేవిధంగా కొత్త పెన్షన్లు, మరియు రైతులకు ఇస్తా అన్నటువంటి రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయశీ కోసం కూడా వెంటనే నిధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు చిన్నయ్య,ఎల్లన్న, గణేష్, ఉప సర్పంచ్లు శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, ప్రశాంత్, నాయకులు రాజేందర్ రెడ్డి, కర్ణ సాగర్ రెడ్డి, చేన్న రాజేశ్వర్, పతాని నరసయ్య, భూమ రెడ్డి, తిరుమల చారి, నరసయ్య, మల్లేష్, ఉట్ల రాజు, రాథోడ్ ప్రకాష్, మహేందర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రమోద్, లు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతినీ సెలవు దినంగా ప్రకటించాలి

### అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో వినతి...

బాన్సువాడ మార్చి 17 (విజన్ ఆంధ్ర). హనుమాన్ జయంతి పర్వదినం సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికం గా సెలవు దినం ప్రకటించాలని కోరుతూ మంగళవారం అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం ఆధ్వర్యం లో సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏవో అధికారి ని వసంత కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అన్ని గ్రామాల లో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజ లందరూ కలిసి జరుపుకునే అతి పెద్ద హిందువు ల పండుగ హనుమాన్ జయంతి అని అలాంటి పండుగ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అధికారికం గా రాష్ట్ర వ్యాప్తం గా సెలవు దినంగా ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ సందర్భం గా సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో వసంత సానుకూలం గా స్పందిస్తూ వినతి



పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాని కి పంపుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం గురు స్వాములు అంబిలిపూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామి, తేలి మహేష్ కుమార్ స్వామి, కల్లేటి వెంకటరమణ స్వామి, దాసరి సతీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఒకచోట... నివాసం మరోచోట..?

- పంచాయతీ సెక్రటరీపై గ్రామస్తుల ఆగ్రహం..?
- గ్రామంలో సెక్రటరీ కనిపించడంలేదు... పనులు ఎలా సాగుతాయి..?
- పంచాయతీ కార్యాలయం ఖాళీ... సెక్రటరీ పట్టణంలో నివాసం?
- గ్రామ ప్రజలకు అందుబాటులో లేని పంచాయతీ సెక్రటరీ..?
- ఉద్యోగం గ్రామంలో... నివాసం పట్టణంలో -- నియమాలు ఎక్కడ..?
- సెక్రటరీ దూరంలో... గ్రామ పనులు ఆలస్యంలో..?

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 17 : టేకులపల్లి మండలం లో సులానగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ పనిచేయాల్సింది గ్రామంలో అయినప్పటికీ, నివాసం మాత్రం పట్టణాల్లో కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాల్సిన సెక్రటరీ గ్రామంలో కనిపించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు ధృవపత్రాలు, వివిధ పథకాల వివరాల కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన సమయంలో సెక్రటరీ అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామాభివృద్ధి పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఉద్యోగం గ్రామంలో చేస్తూ, నివాసం పట్టణంలో ఉంటే ప్రజలకు సేవలు ఎలా అందుతాయి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా ఉండాల్సింది పోయి, తాళం వేసిన కార్యాలయంగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




### పంచాయతీ మల్టీ వర్కర్‌ను డ్రైవర్‌గా వాడుకుంటున్న సెక్రటరీపై విమర్శలు..?

సులానగర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్‌ను పంచాయతీ పనుల కోసం కాకుండా వ్యక్తిగత అవసరాలకు ఉపయోగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి తన వ్యక్తిగత పనులు, ప్రయాణాల కోసం మల్టీ వర్కర్‌ను డ్రైవర్‌లా వాడుకుంటున్నారని గ్రామంలో చర్చ జరుగుతోంది.

ప్రభుత్వం నియమించిన మల్టీ వర్కర్ గ్రామంలో పారిశుధ్యం, పంచాయతీ పనులు, ప్రజా సేవలకు సంబంధించిన బాధ్యతలు నిర్వహించాల్సి ఉండగా, అతన్ని వ్యక్తిగత పనులకు వినియోగించడం సరైంది కాదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ పనులు పక్కనపెట్టి మల్టీ వర్కర్‌ను డ్రైవర్‌లా వాడుకోవడం వల్ల గ్రామంలో అవసరమైన పనులు ఆలస్యమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య ఎన్నిక



మర్రిగూడ మార్చి 17విజన్ ఆంధ్ర : మార్చి 14, 15 తేదీలలో జరిగిన సిఐటియు 13వ మహాసభలో ఏర్పుల యాదయ్యను జిల్లా సహాయ కార్యదర్శిగా రెండవసారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక వర్గ నాయకుడిగా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ముందుండి పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు, రైతులు, శ్రామిక మహిళలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు చేసిన త్యాగాల ఫలితంగా వచ్చిన కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా బలహీనపరుస్తోందని విమర్శించారు. ఈ చట్టాల రద్దు కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం చేస్తామని అన్నారు. కార్మిక వర్గ రాజ్యం సాధన కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ రెండవసారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరియు కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ.. నిధుల కేటాయింపు

**-మర్పల్లి 1వ వార్డులో తీరిన ఏళ్ల నాటి రోడ్డు కష్టం!**

**-సి సి రోడ్డు పనులు ప్రారంభించిన: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సర్పంచ్ రామేశ్వర్**



మర్పల్లి, మార్చి 17 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని 1వ వార్డు ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత కొన్నేళ్లుగా 1వ వార్డులో భగీరథ పైప్ లైన్ కోసం తవ్వడంతో వర్షాకాలంలో బురదమయంగా మారి, రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నడంతో మంగళవారం మండల కేంద్రంలోని ఒకటో వార్డులో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ రామేశ్వర్ స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డును ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ.. "మన గ్రామాభివృద్ధిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ప్రత్యేక అభిమానం ఉంది. వారు చూపిన చొరవ వల్లే ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు సమస్య నేడు పరిష్కారమైంది. ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లి గ్రామంపై ప్రత్యేక చొరవ చూపి, అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు..ఏళ్ల నాటి కష్టాలను తీర్చిన సర్పంచ్ రామేశ్వర్ కు వార్డు ప్రజలు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపిటిసి శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, వార్డ్ మెంబర్లు భరత్, బక్క మహిపాల్ ,దామోదర్, వినోద్ స్వామి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు యాదవ్, శ్రీనివాస్ గుప్తా, రవీందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, పంతులు బావి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో కలకలం

**-గర్భిణి అని కూడా చూడకుండా భార్యను చంపిన భర్త**



జగిత్యాల ఆర్ సి మార్చి 17 (విజన్ ఆంధ్ర) : కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భార్యను, కడుపులో పెరుగుతున్న బిడ్డను కూడా చూడకుండా ఓ భర్త కిరాతకంగా చంపేశాడు. స్థానిక సమాచారం ప్రకారం, మాదాపూర్ గ్రామానికి చెందిన దంపతుల మధ్య గత కొంతకాలంగా చిన్నపాటి కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం రాత్రి మళ్ళీ గొడవ మొదలైంది. స్వల్ప విషయానికే ఆగ్రహానికి లోనైన భర్త, విచక్షణ కోల్పోయి భార్యపై దాడికి దిగాడు. నాలుగు నెలల గర్భిణీ అని కూడా చూడకుండా భార్యపై తీవ్రంగా దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. నిండు గర్భిణిని అత్యంత దారుణంగా హతమార్చడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# రైతు భరోసా నమోదుకు 25 వరకు గడువు

**- కొత్త పాస్‌బుక్ పొందిన వారు, పథకం రాని అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి**

**- ఏవో శ్రీకాంత్**



మర్పల్లి , మార్చి 17 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం లబ్ధి పొందేందుకు అర్హులైన రైతులు ఈ నెల 25వ తేదీ లోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు మరియు గతంలో ఏవైనా కారణాల వల్ల పథకానికి దూరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఫిబ్రవరి 28, 2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు తప్పనిసరిగా తమ బ్యాంక్ ఖాతాలను నమోదు చేయించుకోవాలి. ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు కూడా తమ వివరాలను సమర్పించి పథకం ప్రయోజనం పొందవచ్చని స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ లేదా అప్‌డేట్ కోసం రైతులు ఈ క్రింది పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది:

- పూర్తి చేసిన రైతు భరోసా అప్లికేషన్ ఫారం
- పట్టాదారు పాస్‌బుక్ (హార్డ్) జిరాక్స్ కాపీ
- ఆధార్ కార్డు మరియు మొబైల్ నంబర్
- బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్

అర్హులైన రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద ఈ పత్రాలను అందజేసి వివరాలు నమోదు చేయించుకోవాలి. ఈ ప్రక్రియకు మార్చి 25, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని, కావున రైతులు వెంటనే స్పందించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి



బద్వేలు, మార్చి 17 (విజన్ ఆంధ్ర) బద్వేలు ఆర్టీసీ కి చెందిన గానుగ పెంట, కృష్ణం పల్లె ఆర్డినరీ బస్సునెంబూ29 2715 గల డ్రైవర్ రంతుల్లా అను వ్యక్తిపై కమ్మవారి పల్లె గ్రామానికి చెందిన సుధాకర్ అను ప్రయాణికుడు బస్సు పోరుమామిళ్ల నుండి బద్వేలుకు వచ్చు సమయంలో శీలం వారి పల్లె గ్రామం సమీపంలో దాడి చేయగా డ్రైవర్ కు ముక్కు నుండి తీవ్ర రక్తస్రావం జరిగింది

# కేశవపట్నంలో హోటల్‌లను తనిఖీ చేసిన సివిల్ సప్లై అధికారులు

## 11డొమెస్టిక్ సిలిండర్ల ను స్వాధీనం చేసుకున్న అధికారులు..

## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు....

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 17) ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం కారణంగా డొమెస్టిక్ గ్యాస్, గృహ వినియోగదారులకు కొరత ఏర్పడుతుందని, ముందస్తు చర్యల్లో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. గృహ వినియోగానికి ఉపయోగించే డొమెస్టిక్ గ్లాసులను హోటల్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే, గృహ వినియోగం వంట గ్యాస్ హోటల్కు వినియోగిస్తే శాఖ పరంగా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేశవపట్నం గ్రామంలో హోటల్ లను తనిఖీ చేసి 11 డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. హోటల్ యజమానుల నుండి స్వాధీనం చేసుకున్న సిలిండర్లను కేశవపట్నం శ్రీ వెంకటేశ్వర హెచ్పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గోదాములు భద్రపరిచినట్లు వెల్లడించారు.



ఈ తనిఖీల్లో సివిల్ సప్లై అధికారులు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## హెల్త్ క్యాంపు పరిశీలన : జిల్లా కలెక్టర్



పాపన్నపేట, మార్చి 17, విజన్ ఆంధ్ర; పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆశాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. మంగళవారం పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపు ను ఆమె సందర్శించారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవల సరళిని పరిశీలించారు. కలెక్టర్ వెళ్లిన అనంతరం జిల్లా వైద్యాధికారి శ్రీరాం హెల్త్ క్యాంపు ను పరిశీలించారు.ఈకార్యక్రమంలో మెదక్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ వో హరిప్రసాద్,పాపన్నపేట మెడికల్ ఆఫీసర్ అన్వర్,గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ఉన్నారు.

# రసాయన ఎరువులు తగ్గించి, భూ సారాన్ని పెంచాలి..

### కె వి కె కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు...

విజన్ ఆంధ్ర,( శంకరపట్నం మార్చ్ 17) రైతులు పంట సాగుకు రసాయనే ఎరువులు తగ్గించి భూ సారాన్ని పెంచాలని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్రావు రైతులకు సూచించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మెట్ పల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై, పంటలపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన కెవికె కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు కాలానుగుణంగా పంటలు సాగు చేయాలని, రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో నేల సారవంతత తగ్గడం, ఖర్చులు పెరగడం జరుగుతుందని, ఎన్ ఎం ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఒక స్థిరమైన ప్రత్యామ్నాయం, తక్కువ ఖర్చుతో, నేల సారాంశాన్ని, మెరుగుపరచడం, పంటల నాణ్యత పెంపు,రైతులకు జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, రైతులకు అవగాహన కల్పించిన పేర్కొన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపే ముందుకు సాగి, వ్యవసాయం చేసుకొని భూ సారాంశం కాపాడాలని సూచించారు.



మొలంగూర్, మెట్ పల్లి గ్రామాల కు చెందిన 125 మంది రైతు లకు కిట్ల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్ గొట్టే మధు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పీ డీ ఆత్మ, కరీంనగర్ చత్రూ నాయక్, మానకొండూర్ ఆత్మ చైర్మన్ దావ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఓ వెంకటేష్ , గుడాటి పల్లె ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, ఏ ఈ ఓ లు తిరుపతి, కీర్తన, రాజ్ కుమార్, సీ ఆర్ పీ లు కవ్వ పద్మ, జహేదా, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల ను ముందస్తు అరెస్టు



కుకునూరుపల్లి, మార్చి 17,విజన్ ఆంధ్ర : గ్రామపంచాయతీ కార్మికుల జివో 51 ని సవరించి, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా హైదరాబాద్ బయలుదేరుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిని కుంకునూరుపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు భోగి సాయి కుమార్, ఉప అధ్యక్షుడు దబ్బెట నాగరాజు, ముస్త్యాల రాజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# విజయలక్ష్మి హాస్పిటల్ తనిఖీ

### -షోకాస్ నోటీసులు జారీ

### - జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

తొర్రూర్ మార్చ్ 17(విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను (డాక్టర్ పి కిరణ్ కుమార్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రి సంబంధిత వైద్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నిమిత్తం ఈత నిఖీ చేపట్టారు. అయితే, తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించినట్లుజిల్లావైద్యఆరోగ్యశాఖాధికారితెలిపారు. ఆయనమాట్లాడుతూ, ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబడదని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందిపై ఉందని తెలిపారు. ఈ సంఘటనపై



పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు.

# తంగేళ్లగూడెం 'టార్పాలిన్' కన్నీరు

### వణుకుతున్న పసిపాపలు.. వృద్ధుల ఆవేదన..

### 'ఇందిరమ్మ' నీడ కోసం 60 కుటుంబాల ఆర్తనాదం!

పెన్ పహాడ్, మార్చి 17 ( విజన్ ఆంధ్ర ) : అభివృద్ధి అట్టహాసాలు అంబరాన్ని తాకుతున్న వేళ.. ఆ నిరుపేద గూడు మాత్రం అగాధంలోనే కొట్టుమిట్టాడుతోంది. మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామపంచాయతీ జంగంపడిగా కాలనీలో నిరుపేదల పరిస్థితి చూస్తుంటే నాగరిక సమాజం తలదించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. గత కొన్ని ఏళ్లుగా చినిగిన టార్పాలిన్ పట్టాల కింద, కురుస్తున్న వర్షంలో తడుస్తూ, ఎముకలు కొరికే చలిలో వణుకుతూ ఆ 60 కుటుంబాలు సాగిస్తున్న జీవన పోరాటం వర్ణనాతీతం.

**కన్నీటి ధారల మధ్య జాగారం:**

రాత్రి వేళ వర్షం పడితే చాలు.. ఆ గుడిసెల్లో ఉండటం మృత్యువుతో చెలగాటం ఆడటమే. పైనుంచి కురిసే వాన నీరు, కింద బురద.. కూర్చోవడానికి చోటు లేక, పడుకోవడానికి పొడి నేల దొరకక, పసిబిడ్డలను చంకన వేసుకుని రాత్రంతా నిలబడే గడపాల్సిన దుస్థితి



చూస్తుంటే ఎవరికైనా కంట నీరు రాక మానదు. "మా కష్టాలు చూడలేక దేవుడు కూడా కన్నీరు పెడుతున్నాడేమో కానీ, మా తలరాతలు మాత్రం మారడం లేదు" అని బాధితులు వెక్కి వెక్కి ఏడుస్తుంటే ఆ ప్రాంతమంతా విషాదంలో మునిగిపోతోంది. పాములు, తేళ్ల భయం నీడలా వెంటాడుతున్నా.. తలదాచుకోవడానికి మరో దారి లేక విధిని నిందిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు.

**నాడు అందిన చేయూత.. నేడు మిగిలిన ఎదురుచూపు:**

సరిగ్గా 13 ఏళ్ల క్రితం, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ కాలనీలో ఒక వెలుగు రేఖ మెరిసింది. అప్పట్లో కొంతమందికి 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేసి ప్రభుత్వం గూడు కల్పించింది. పక్కా ఇళ్లు పొందిన వారు నేడు సురక్షితంగా నిద్రిస్తుంటే, అదే కాలనీలో మిగిలిపోయిన సుమారు 60 కుటుంబాల పరిస్థితి నేడు అత్యంత దయనీయంగా మారింది. చిన్న పిల్లలు, పండు ముసలివారు ఆ చినిగిన పట్టాల కిందే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు.

**చిగురిస్తున్న ఆశ.. ప్రభుత్వంపైనే నమ్మకం:**

"నాడు మాకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే.. మళ్ళీ ఇప్పుడు అదే ప్రభుత్వం వచ్చింది. మా కన్నీళ్లు తుడిచే రోజు దగ్గరపడిందని ఆశగా ఎదురుచూస్తున్నాం" అని కాలనీ వాసులు గొంతు బాదుకుంటున్నారు. 13 ఏళ్ల క్రితం ఆగిపోయిన తమ ఇళ్ల కల, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైనా నెరవేరుతుందని వారు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. తమకు కూడా 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేసి, ఈ నరకయాతన నుండి విముక్తి ప్రసాదించాలని వారు వేడుకుంటున్నారు. ఈ 60 కుటుంబాల ఆర్తనాదం పాలకుల చెవిన పడాలి. అధికారులు మానవత్వంతో ఆలోచించి, యుద్ధ ప్రాతిపదికన ఈ కాలనీని సందర్శించి వారికి ఆసరా అందించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

తెలకపల్లి, మార్చి 17 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీ చేశారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు, 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు రోగులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలు పరిశీలించారు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహాల నిర్మాణం ప్రగతి పనులను పర్యవేక్షించారు వచ్చే నెల 20 నాటికి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని సూచించారు అదే విధంగా గౌ రెడ్డి పల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షలు పూర్తి చేయాలన్నారు ఉత్తమ మార్కులు సాధించి మంచి పేరు తీసుకురావాలన్నారు అదేవిధంగా కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ సహపంక్తి మధ్యాహ్నభోజనం చేశారు, డి ఎం అండ్ హెచ్ ఓ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం ఎన్నిక

ఇబ్రహీంపట్నం, మార్చి 17 (విజన్ ఆంధ్ర ) : మంచాల మండల పరిధిలోని ఖాగజ్ ఘట్ గ్రామంలో మంగళవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిని శాలిని హాజరయ్యారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా పసుల రవి, ఉపాధ్యక్షులుగా యాట సుధాకర్, కార్యదర్శిగా పూజారి నవీన్, డైరెక్టర్లుగా యార నరేష్, పసుల జంగయ్య, పూజారి కృష్ణ, యార శేఖర్, యాట శివ, యార ప్రవీణ్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పసుల రవి మాట్లాడుతూ... మత్స్య పారిశ్రామిక సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మత్స్యకారులు సంక్షేమానికి పాటుపడతానన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన మత్స్యకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘం కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోద్రమోని నర్సింహ, యాట జంగయ్య, యార రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన కౌన్సిలర్ సౌజన్య విజయ్ కుమార్

బెల్లంపల్లి, మార్చి 17 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు (అంబేద్కర్ నగర్)లో కౌన్సిలర్ బెద్దల సౌజన్య విజయ్ కుమార్ ప్రజా సేవలో మరోసారి ఆదర్శంగా నిలిచారు. వృద్ధులు, వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లలేని పరిస్థితిని గుర్తించిన ఆమె, స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించి, పెన్షన్ పొందేందుకు అవసరమైన ఇన్‌కం సర్టిఫికెట్లను సిద్ధం చేయించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరాలనే లక్ష్యంతో కౌన్సిలర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దగ్గరగా తెలుసుకుని వెంటనే స్పందించారు. కార్యాలయాల చుట్టూ తిరగలేని పరిస్థితిలో ఉన్న వారికి ఈ సేవ ఎంతో ఉపశమనం కలిగించింది. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పత్రాలు సేకరించడం మాత్రమే కాకుండా, అవసరమైన ధృవపత్రాల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసి, ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అనేక మంది వృద్ధులు, వికలాంగులు తక్కువ సమయంలోనే తమ పెన్షన్ పొందేందుకు అర్హత సాధించారు. ఈ సేవా కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, "ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఇంటి వద్దకే వచ్చి పరిష్కారం చూపడం ఎంతో అభినందనీయం" అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని కౌన్సిలర్ బెద్దల సౌజన్య విజయ్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తానని వారు అన్నారు.

# సామాజిక సమరసతతోనే సమగ్ర అభివృద్ధి

**- కుల భేదాలు లేకుండా ఐక్యతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం**

**- స్వదేశీ జాగరణ్ మంచ్ స్టేట్ కో- కన్వీనర్ ఈశ్వర్**

చేవెళ్ల,మార్చి 17 (విజన్ ఆంధ్ర): సమాజంలో కుల, వర్గ భేదాలకు చోటు లేకుండా అందరూ సమానంగా జీవించే వాతావరణం ఏర్పడాలని స్వదేశీ జాగరణ్ మంచ్ స్టేట్ కో- కన్వీనర్ ఈశ్వర్ జీ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధి దేవునిఎర్రవల్లి వార్డులో నిర్వహించిన పంచ పరివర్తన కార్యక్రమంలో భాగంగా సామాజిక సమరసతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో హరిజన్ శివయ్య ఇంట్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో- కన్వీనర్ ఈశ్వర్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచ పరివర్తనలో భాగంగా సామాజిక సమరసతతో పాటు కుటుంబ వ్యవస్థ బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వాడకం, పౌర విధుల నిర్వహణ వంటి అంశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుల, వర్గ భేదాలు సమాజాన్ని విభజిస్తాయని, వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ కలిసిమెలిసి జీవిస్తేనే శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరస్పర అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. సామాజిక సమరసత భావన ప్రతి ఇంటికీ చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని వివరించారు. ప్రజల్లో మంచి విలువలు పెంపొందించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. పంచ పరివర్తన ద్వారా సానుకూల మార్పులు తీసుకురావడం సాధ్యమని ఈశ్వర్ జి తెలిపారు. సమాజంలో ఐక్యత బలపడితేనే అభివృద్ధి దిశగా ముందడుగు పడుతుందని అభిప్రాయం వ్యక్తపరుస్తూ, ప్రతి గ్రామంలో సంఘ శాఖ ఏర్పాటు చేయాలని స్వయం సేవకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తి సత్యనారాయణ యాదవ్ , హరిజన్ రామకృష్ణ, సామ కృష్ణారెడ్డి, కారికే మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బిఎస్ నారాయణరెడ్డి




కడప, మార్చి 17 ( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు మహానగరంలో పరిణయ కన్వెన్షన్ హాలు నంద రెడ్డి గర్జన జాగృతి వ్యవస్థాపకులు గుర్రం పాపిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాలను వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి సేవలందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పనిచేస్తున్నందుకు తెలంగాణలోని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్లీ రెడ్డి రామిరెడ్డి, యాంకర్ శ్యామల రెడ్డి, గుర్రం పాపిరెడ్డి చేతుల మీదుగా శ్రీ పరాభవ నామ సంవత్సర 2026 ఉగాది పురస్కారం కడప జిల్లాకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, మరియు సంఘ సేవకులు బిఎస్ నారాయణరెడ్డి (ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు) అందుకున్నారు. ఈ పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు గుర్రం పాపిరెడ్డి కి బిఎస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణరెడ్డి ఉగాది పురస్కారం అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు అభిమానులు ఎన్జీవో సంఘం సభ్యులు నారాయణరెడ్డి ని అభినందించారు

# మొక్కజొన్న క(న)ష్టాలు పట్టించుకోరా..?

**-హైటెక్ మోసం... రైతులకు శాపం**

**-పట్టించుకోని వ్యవసాయ శాఖ**





వాజేడు,మార్చి17(విజన్ ఆంధ్ర): హైటెక్ మొక్కజొన్నతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల రక్తం చెమటోడ్చి పండించిన పంట దిగుబడి రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతన్నలు ఉన్నారు. మక్కా రైతుల కష్టాలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గత సంవత్సరం కూడా హైటెక్ మొక్కజొన్న గింజలు పంట చేతికి వచ్చే దశలో నాసి రకం విత్తనాలు కావడంతో కంకులు సరిగ్గా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరికి నష్టపరిహారం చెల్లించారు. అంతవరకు బాగానే ఉంది. మళ్లీ ఈ సంవత్సరం కూడా అదే హైటెక్ కంపెనీ విత్తనాలు రైతులకు ఇచ్చారంటే రైతులను మోసం చేసినట్టు స్పష్టంగా అర్థం అవుతుంది కదా..గత సంవత్సరం ఫెయిల్ అయిన విత్తనాలు మళ్లీ ఈ సంవత్సరం కూడా ఇస్తే వ్యవసాయ శాఖ ఏం చేస్తున్నారు? రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులకు లేదా..? ఏజెన్సీ పేద రైతులు అమాయకత్వాన్ని పెట్టుబడిగా చేసుకొని బహుళ జాతి హైటెక్ కంపెనీ ఆర్గనైజర్లు రైతులను నట్టేట ముంచుతున్నారు. మొక్కజొన్న పంట నష్టం వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్క జొన్న రైతుల బాధలు వీడియోలు తీసి రైతులు సోషల్ మీడియాలో పెడుతున్నారు. అదేవిధంగా పలు పత్రికలలో కథనాలు వచ్చిన వ్యవసాయాధికారులు తమకేమీ సంబంధం లేనట్లు ఉండడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు..? బహుళ జాతి హైటెక్ కంపెనీ ఆర్గనైజర్లపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు ఏ రకంగా ఉందో.. అర్థం అవుతుంది. వ్యవసాయాధికారులు బాధ్యతరహిత్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయాధికారులు హైటెక్ కంపెనీ ఆర్గనైజర్లతో కుమ్మక్కైనట్టు అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. మొక్కజొన్న రైతులకు నష్టం జరిగితే కనీసం విచారణ కూడా చేయట్లేదంటే.. వ్యవసాయ అధికారులు పనితీరు ఏ రకంగా ఉందో.. అర్థమవుతుంది. హైటెక్ మొక్కజొన్న రైతుల కష్టాలు వ్యవసాయ అధికారులకు కనిపించట్లేదా..? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ పట్టించుకొని మొక్కజొన్న రైతుల నష్టాలపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని మొక్కజొన్న రైతులు కోరుతున్నారు

## బజార్ హత్నూర్ యువకులకోసం డ్రైవింగ్ లైసెన్సు కొరకు మరో సదావకాశం

### ఎస్సై సంజయ్ కుమార్



బజార్ హత్నూర్,మార్చి 17,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండల పోలీస్‌ల ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్ యువకులకోసం డ్రైవింగ్ లైసెన్సు కొరకు మరో సదావకాశం కలిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకు లైస్సన్ అప్లై చేసుకున్నవారు మీ డాకుమెంట్ ని 18/03/2026 రోజున స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరని, అలాగే నూతనంగా మీ సేవ ద్వారా ఆన్ లైన్ చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు అని...బజార్ హత్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్ కోరారు.

## శివాలయం గుడికి సోలార్ సీసీ కెమెరాలు అందజేత

అందోల్ /మెదక్ మార్చ్ 17(విజన్ ఆంధ్ర ):మాస శివరాత్రిని పురస్కరించుకొని రేగోడు మండల మర్పల్లి గ్రామ శివాలయంకు 40,000/- వేల రూపాయల విలువ గల 04 సోలార్ సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గుడి పూజారి గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామ శివాలయ కు దాతలు వట్ పల్లి మండలం కేరూరు గ్రామ నివాసి వీరన్న పటేల్,నారాయణఖేడ్ పట్టణ నివాసి ప్రభాకర్ గౌడ్ సోలార్ సిసి కెమెరాలు.మరవెల్లి గ్రామ నివాసి నాగరాజు సెట్ రూటర్ ను అందజేశారు.అన్న ప్రసాద వితరణ దాత పెద్ద పన్యాల కమలమ్మ – అబయ్య చేశారు.దాతలకు గ్రామస్తులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

## అందరికీ ధన్యవాదాలు :రామ సుబ్బారెడ్డి



అనంతపురం టౌన్ మార్చి 17 (విజన్ ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తరపున రంజాన్ పండుగను పురస్కరించుకొని నగరంలోని సాయి నగర్ లో ఉన్న అంబేద్కర్ భవన్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లింలు మైనారిటీలు అధికారులు అనాధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

మల్హర్, మార్చి 17 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలోని రుద్రారం గ్రామంలో అలీవ్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రగిరి సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య హాజరై మాట్లాడారు. మహిళలు తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో మంత్రి శ్రీధర్ బాబు అలీవ్ డిఆర్డీఏ సెర్ప్ సంస్థ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేపిస్తున్నట్లు తెలుపుతూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ పాలకవర్గ సభ్యులు, సెర్ప్ సంస్థ ఏపిఎం హనుమంతు, సిసి రవి కుమార్, సిసిలు, విఓఏలు,విఓ, ఎస్. హెచ్ జీ సభ్యులు మహిళా సంఘాల సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నల్లమల్లలో ఘనంగా హోలీ సంబరాలు

### నల్లమల్లలో ఘనంగా హోలీ సంబరాలు

### ఒకరినొకరు రంగులు చల్లుకోని శుభాకాంక్షలు తెలిపిన వైనం

### అచ్చంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు



అచ్చంపేట మార్చి.4( విజన్ ఆంధ్ర) : నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలలో బుధవారం అత్యంత వైభవంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు హోలీ సందర్భంగా మహిళలు కోలాటాలు వేస్తూ వ్యాపార సంస్థల వద్ద హోలీ మామూలు వసులు చేయడం జరిగింది ఈ సంవత్సరం చంద్రగ్రహణం రావడంతో హోలీ సంబరాలు జరుపుకునేందుకు కొంత అంతరాయం ఏర్పడింది దీంతోపాటు మంగళవారం రావడం సంబరాలు రెండు రోజులు నియోజవర్గంలో మహిళలు యువకులు వృద్ధులు ఉద్యోగులు సంబరాల వేడుకలు జరుపుకోవడం జరిగింది అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ లింగాల ఉప్పునుంతల అమ్రాబాద్ పదర చారకొండ వంగూరు అచ్చంపేట మండలాల్లో మంగళవారం కొంతమేర హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది బుధవారం అచ్చంపేట పట్టణంతోపాటు అన్ని మండలాల గ్రామాల్లో హోలీ వేడుకలు పూర్తిస్థాయిలో ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పత్రికా విలేకరులు యువత మహిళలు వృద్ధులు ఉదయం నుంచే ప్రధాన రహదారులపై రంగులు చల్లుకొని ఎంతో సంతోషంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకల్లో అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ తుపాతు ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ అధికారులు అనధికారులు పాల్గొని ఒకరినొకరు రంగులు చల్లుకున్నారు ఈ వేడుకల్లో యువత మహిళలు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముధోల్‌లో ప్రజల ప్రాణాలతో జూదం...

### -ఐదేళ్లుగా బేస్‌మెంట్ దశలోనే 30 పడకల ఆసుపత్రి నిర్మాణం

### -టీఆర్‌పీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ ఆగ్రహం

ముధోల్, మార్చి 17 : ముధోల్ ముధోల్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఐదేళ్లుగా బేస్‌మెంట్ దశలోనే నిలిచిపోవడం పట్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పార్టీ కార్యకర్తలతో కలిసి ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2022లో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ఇప్పటికీ పూర్తికాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పనులను పట్టించుకోకపోవడం, స్థానిక ప్రజాప్రతినిధులు ఫాలోఅప్ చేయడంలో విఫలమవడం వల్లే నిర్మాణం నిలిచిపోయిందని ఆరోపించారు.

ప్రస్తుతం వైద్య సేవలు అందిస్తున్న పాత ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, రోగులు మరియు వైద్య సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి సేవలు కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర వైద్యం కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.

ఆసుపత్రి నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయి? నిధుల మళ్లింపు జరిగిందా? అనే అంశాలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్లోడ్ శంకర్ మరియు టీఆర్‌పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి

### బడ్జెట్ సమావేశాల లోనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి.యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ.



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి17(విజన్ ఆంధ్ర); గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఇచ్చిన వేతనాల పెంపు హామీని అమలు చేయాలని,గ్రీన్ ఛానల్ ద్వారానే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చలో హైదరాబాద్ వెళ్లిన కార్మికులను అరెస్టులు చేసి ఎక్కడికి ఎక్కడ నిర్బంధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి చిన్న పాక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న కార్మికులను తెల్లవారుజాము నుంచి అరెస్టు చేసి హైదరాబాదులో ధర్నా చేయకుండా ఎక్కడికక్కడ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లో నిర్బందించడానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు.ఇందిరామరాజ్యం ప్రజా పాలన పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని అందులో కార్మికులకు వేతనాల పెంపు కోసం బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారానే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల మెడ పై ఉరితాడు లాంటి మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని ఆనాడు పోరాడుతుంటే మద్దతు ఇచ్చారని తమ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అమలు చేయకపోగా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగించడం న్యాయం కాదని అన్నారు.అర్హత కలిగిన వారిని చేయాలని కనీస వేతనం 26 వేలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన యాదాద్రి భువనగిరి, నల్లగొండ,జనగాం జిల్లా నాయకులు పొన్న అంజయ్య,ఎల్లేష్,స్వామి,జ్ఞానేశ్వర్,ఏడుకొండలు,భాస్కర్,రమేష్,కవిత,అండాలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ ఈవో) రమాదేవి బుధవారం అధికారికంగా స్వీకరించారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఆమెను వేములవాడ నుంచి కొండగట్టు ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నేడు ఆమె ఆలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పలు కీలక సూచనలు చేశారు:

ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు, వీఐపీ భక్తులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చి స్వామివారి దర్శనం కల్పించాలని అర్చకులను, అధికారులను ఆదేశించారు.

విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిజిటల్ సేవలు: భక్తుల సౌకర్యం కోసం త్వరలోనే ఆలయ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని, భక్తులు సమర్పించే బంగారం, వెండి కానుకలకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరిత తిరుపతయ్య



గద్వాల మార్చి 4 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలెక్టరేట్ నందు జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గద్వాల జిల్లా సమస్యలు, నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితి గురించి కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటు గద్వాల జిల్లా అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

గంభీరావుపేట మార్చ్ 4 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజునజర్నలిజం అంటే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా, వార్త లక్షణాలు,వార్తనిర్మాణం, లీడ్ ఎడిటింగ్, వార్త కథనాలు, వార్త అనువాదం, ఇంటర్వ్యూలు చేసే విధానం మరియు జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు, మరియు సోషల్ మీడియా సైట్‌లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి, ఉన్నత చదువులు,ఉద్యోగ,ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి.వాణి మేడం గారు,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ .కే. వి బిక్షమయ్య,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్, సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం, రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో ఈవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల మార్చి 04(విజన్ ఆంధ్ర); చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 23వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం గణపతి పూజ స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు. అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు జేరిపోతుల



సత్యనారాయణ,కుక్కల మోహన్,కోనేటి ఎల్లయ్య, బొబ్బలి సందీప రెడ్డి,గాలి యాదమ్మ లింగయ్య,నాగిళ్ళ సుధాకర్,డిసిసి జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,పాటి నర్సిరెడ్డి,పాటి మాధవరెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,బెల్లి సత్తయ్య,ఎద్దులపురి కృష్ణ,

పిశాటి భీష్మా రెడ్డి,సిలివేరు శేఖర్,ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,పల్లపు బుద్ధుడు,కమ్మంపాటి సతీష్,మెట్టు మనోహర్,సల్లరాజు,ఆలయ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి,గంజి వెంకటేశం,వరకంతం నర్సిరెడ్డి,రుద్రరపు లింగస్వామి,జిట్టా సాయిలు,వనమా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్

### - మద్యపాన నిషేధంపై తీర్మానం

చిట్యాల మార్చ్ 04(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో మద్యం,మత్తు పదార్థాల విక్రయాలు నిషేధిస్తూ గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేయబడింది. గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం షాపుల యజమానులను పంచాయతీ కార్యాలయం వద్ద కి పిలిపించి గ్రామ అభివృద్ధి యువత సంక్షేమం కోసం మద్యం విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని సర్పంచ్ కోరడంతో ఆయన పిలుపు మేరకు బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యము మత్తు పదార్థాలు విక్రయం జరుపబోమని సర్పంచ్ సమక్షంలో లిఖితపూర్వకంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయం. ప్రజల నుంచి మహిళా సంఘాల నుంచి యువత నుంచి పెద్ద ఎత్తున ఈ నిర్ణయం పట్ల విశేష స్పందన వస్తుంది. యువత సన్మార్గంలో నడిచేందుకు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు. మద్యపాన నిషేదిత



గ్రామంగా తీర్చిదిద్దడంమే నా లక్ష్యం. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారుల సమావేశం...

బోధన్, మార్చి04 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం కార్యాలయంలో చేపట్టిన సమావేశంలో నీరు- వేసవి కార్యాచరణ ప్రణాళిక తయారీని, సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడానికి, విద్యుత్ ఛార్జీలను తగ్గించడానికి, మోటార్ల దీర్ఘాయువును మెరుగుపరచడానికి 1 హెచ్పీ 5 హెచ్పీ మోటార్ల వద్ద కెపాసిటర్లను బిగించి పరిష్కరించేందుకు చర్యల చేపట్టాలని సమీక్ష చేపట్టారు. పారిశుధ్యాన్ని నిర్ధారించడం, రెసిడెన్షియల్ పాఠశాలల్లో దోమతెరలను ఏర్పాటు చేయడం వంటి దోమల నిరోధక చర్యలు, పాఠశాలల్లో కొత్తగా మంజూరు చేయబడిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. భవిత కేంద్రాలలో సమీక్షించిన సౌకర్యాలు సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలపై సమీక్ష చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుక కొరతను పరిష్కరించడంపై, యూరియా సరఫరాను సమీక్షించారు. పీర్,ఆర్డీ, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద కార్మిక ఓటింగ్‌ను సమీక్షించారు. వేసవిలో పారిశుధ్యం, పన్ను వసూలు, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్,ఎంపీడీవో, ఎంపీఓ, ఎంఈఓ, ఐసీడీఎస్, ఏఈపిఆర్, ఏఈఆర్డబ్ల్యూఎస్ ఏఈఎంబి, ఏపిఎం, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాజులపల్లీలో కార్మికుల మధ్య ఘర్షణ

### - ఆటపట్టింపులు వివాదానికి దారి ఒకరు కోమాలో మరొకరు రిమాండ్‌కు

దౌల్తాబాద్, మార్చ్ 4 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో కార్మికుల మధ్య నెలకొన్న వ్యక్తిగత విభేదాలు తీవ్ర ఘర్షణకు దారితీశాయి. ఒకరు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లగా, మరొకరిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మల్లెల కృప వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కోర్నాల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమృత్ లాల్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు సమాచారం. కోర్నాల్ తరచూ అమృత్ లాల్‌ను ఆటపట్టిస్తూ ఉండేవాడని తోటి కార్మికులు చెబుతున్నారు.

ఈ క్రమంలో సోమవారం సాయంత్రం పని సమయంలో కోర్నాల్, అమృత్ లాల్ ముఖానికి సిమెంట్ రాస్తూ అతని అంగి పట్టుకుని గుంజినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో అవమానంగా భావించిన అమృత్ లాల్ ఆగ్రహంతో అక్కడే ఉన్న పారతో కోర్నాల్ తలపై బలంగా కొట్టాడు. దాంతో కోర్నాల్‌కు తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారక స్థితిలో కుప్పకూలాడు. గాయపడిన కోర్నాల్‌ను సహచరులు సమీప ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అతను కోమాలో ఉన్నట్లు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అమృత్ లాల్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ముత్తారం,మార్చి 17(విజన్ ఆంధ్ర) : మంగళవారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ స్కాలర్షిప్స్,కెరీర్ గైడెన్స్,టోల్ ఫ్రీ నెంబర్లు – 1098,181,14567,155326, పర్సనల్ హైజీన్ మొదలగు అంశాల పై విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జయకిషన్ ఓజా,సిహెచ్ పరిశయ్య,లక్ష్మీ నారాయణ, మానస,ఫర్జానా,రజిత,కృష్ణ,సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

### తాడిచెర్ల ఆరోగ్య కేంద్రంలో

# ప్రత్యేక వైద్య శిబిరం

### రోగులను పరిక్షించి మందులు పంపిణీ



మల్హార్, మార్చి 17 విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులతో వైద్య సేవలను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో గైనిక్ ఓపి 35, పీడియాట్రీక్ ఓపి 21, జనరల్ ఓపి 95, ఆర్థోపెడిక్ 61,ఆప్తమాలజీ ఓపి 35, డెంటల్ –ఓపి 09 మొత్తం 256 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ వినయ్ భాస్కర్, డాక్టర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులతో పాటు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంపల్లి మల్లమ్మ జ్ఞాపకార్థం సాయి భోజన్ అన్నదానం



బెల్లంపల్లి మార్చి 17 విజన్ ఆంధ్ర : కాంపల్లి మల్లమ్మ జ్ఞాపకార్థంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి భోజన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంపల్లి మల్లమ్మ కుటుంబ సభ్యులు, ఆప్త మిత్రులు నల్ల శ్రీనివాస్, దుర్గం మారుతి, కొంక శ్రీనివాస్, జక్కం తిరుపతి తదితరులు ఆర్థిక సహకారం అందించారు. గర్భిణీలు, బాలింతలు, డయాలసిస్ రోగులు మరియు అవసరమైన వారికి అన్నదానం చేశారు.

ఆసుపత్రిలోని రోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని సంతృప్తి వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి మాట్లాడుతూ “ఆకలితో ఉన్నవారిని ఆదరిద్దాం -- అన్నదానంతో తృప్తి పరుద్దాం” అని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యంగా ట్రస్ట్ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, వెంకటేష్, దాగం తిరుపతి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం లేదా సేవా కార్యక్రమాలకు సహకరించదలచిన వారు ట్రస్ట్ ప్రతినిధులను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# సంఘ సభ్యునికి అసోసియేషన్ చేయుత...

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 17) : సంఘ సభ్యుడు అనారోగ్యానికి గురికవడంతో సంఘ సభ్యుల మానవత్వం పరిమళించి, సంఘ సభ్యుల మానవత్వం తో ఆ బాధిత కుటుంబానికి, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆసోసియేషన్, అధ్యక్షులు చౌడమల్ల సంపత్ ఆధ్వర్యంలో నగదు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి మాట్లాడారు. శంకరపట్నం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం సభ్యుడు ఎండి అజీమ్ అనారోగ్యానికి గురికావడంతో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఆసోసియేషన్ అజీమ్ కు 21000 నగదును మండలాధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో అందజేసినట్లు సిరి రవి తెలిపారు. అజీమ్ ఆరోగ్యం నయం కావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ కుటుంబానికి అండగా నిలిచి హార్దిక సహాయం అందించినందుకు, అజీమ్ తో పాటు కుటుంబ సభ్యులు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రీతి రమేష్, మండల అధ్యక్షుడు సంపత్, ప్రధాన కార్యదర్శి గొంగోని కుమార్, కోశాధికారి మొలుగూరి రమేష్, ఉపాధ్యక్షులు ఎస్ డి గోరెమియా, నర్సింగోజు మనోచారి, పాండాల శ్రీనివాస్, వంగ శ్రీనివాస్, బొజ్జ చంద్రమౌళి, సుద్దాల కుమార్, జినుక కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల రైతు వేదికలో 125 మంది రైతులకు సహజ వ్యవసాయ కిట్ల పంపిణీ

బెల్లంపల్లి మార్చి 17 విజన్ ఆంధ్ర : జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్లో భాగంగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ రైతు వేదికలో 125 మంది ఎంపికైన రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పెన్, నోట్‌బుక్, క్యాప్, క్లాత్ బ్యాగ్, క్యాలెండర్‌లతో కూడిన కిట్లను అందజేశారు.

ఏడిఏ రాజానరేందర్ మాట్లాడుతూ , రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజ వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేసి, నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెంచేందుకు కంపోస్ట్, పశువుల ఎరువులు వినియోగించాలని తెలిపారు. ఏఈవో తిరుపతి సహజ వ్యవసాయ పద్ధతులు, జీవామృతం, అగ్నాస్త్రం తయారీ విధానాలను వివరించారు. క్రిషి సఖులు అరుణ, భాగ్య గ్రామ రైతులకు అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. క్రిషి సఖి అరుణ, క్రిషి సఖి భాగ్య లు మాట్లాడుతూ గ్రామంలో లోని రైతులకు సేంద్రియా సాగు, ప్రకృతి సాగు లో తమ వంతు సహాయం చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు సహజ వ్యవసాయం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



గంభీరావుపేట మార్చి 17 (విజన్ ఆంధ్ర) :గంభీరావుపేట మండలంలోని నర్మాల రైతు వేదికలో మంగళవారం రోజున ఏటీఎంఏ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ( ఏడిఏ) ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ , నర్మాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ సందీప్ కుమార్ పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ,సమావేశంలో సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం మరియు యూరియా వినియోగాన్ని తగ్గించే విధానాలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు సహజ పద్ధతులను అవలంబించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నర్మాల సర్పంచ్ రాజాబోయిన అర్చన , ఉప సర్పంచ్ సుదర్శన్ , కొల్లమద్ది సర్పంచ్ యాదబోయిన దిలీప్ , ఉప సర్పంచ్ లక్ష్మణ్ తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మైనార్టీ అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమణులు

మంగపేట మార్చి17; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం

మంగపేట మండలంలోని దొమేడ గ్రామంలోనీ ముస్లిం సోదరుల మసీద్ కు చుట్టూ ప్రహరీ గోడ కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి తెలియజేయాగ వెంటనే మంత్రి సీతక్క స్పందించి 6 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ మంజూరు చేయగా మంగళవారం నిర్మాణ పనులను ముస్లిం మత పెద్దలు మొల్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులచే ప్రారంభించారు అనంతరం మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం సోదరిమనులు అదేవిధంగా రంజాన్ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఇది చాలా పవిత్రమైన నెలగా వారు భావిస్తారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పంపగా కాంగ్రెస్ పార్టీ నాయకులచే ముస్లిం కుటుంబాలకు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు పల్నాటి సంతోష్ మహ్మద్ ఆశీ కొమరం కన్నయ్య పాల్గొన్నారు.

## నిలిగిరి కర్రల అక్రమ రవాణ దుగ్నపల్లి పంచాయతీ ట్రాక్టర్ సీజ్

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 17 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం దుగినేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ను సీజ్ చేసిన అటవీశాఖ అధికారులు, అడవిలో నుంచి అనుమతి లేకుండా నీలగిరి కర్రలను తరలిస్తున్న దుగ్నపల్లి పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గ్రామంలోని చెత్తను పారబోసి తిరిగి వస్తున్న సమయంలో అడవిలో నుంచి నీలగిరి కర్రలను లోడ్ చేసుకున్నాడని అందిన సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు ట్రాక్టర్ ను పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించిన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు



# మహనీయుల విగ్రహాల తొలగింపుపై ఆగ్రహం --- పునఃస్థాపనకు డిమాండ్



తుంగతుర్తి మార్చి 17 ( విజన్ ఆంధ్ర) తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో 2011 జనవరి 3న ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు జగ్జీవన్ రామ్ విగ్రహాలను తొలగించేందుకు చేసిన ప్రయత్నాలు ఉద్రిక్తతలకు దారి తీసాయి. విగ్రహాలు ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మాదిగ సమాజంలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని అరుంధతి సంఘం యువజన నాయకులు తెలిపారు. అయితే అగ్రవర్ణాలు మరియు బీసీల కుట్రతో మాదిగ సమాజంలో విభేదాలు రేకెత్తించారని ఆరోపిస్తూ, గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మార్వో కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు .విగ్రహం చిన్నదిగా ఉందనే కారణంతో తొలగించేందుకు ప్రయత్నించారని, ఇది పోలీసు వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. తమ డిమాండ్ ఏమిటంటే --- తొలగించిన అదే ప్రదేశంలో బాబు జగ్జీవన్ రామ్ గారి పూర్తి స్థాయి విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని అన్నారు ఇక కొంతమంది మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు పేరుతో చందాలు సేకరించి, గతంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విగ్రహం ఏర్పాటు చేసిన సభ్యులకు తెలియజేయకుండానే విగ్రహాన్ని తొలగించడం సరైన పద్ధతి కాదని ఆరోపించారు విద్యార్థులు మరియు యువత మహనీయుల విగ్రహాల ద్వారా ప్రేరణ పొంది సమాజంలోని చెడు సంప్రదాయాలను నిర్మూలించాలని ఉద్దేశంతో ఈ విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కాబట్టి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, ఇప్పటికే ఉన్న మహనీయుల విగ్రహాలకు భద్రత కల్పించాలని అధికారులను కోరారు



## రాష్ట్ర స్థాయి సర్పంచుల సంఘం సమావేశంలో ఆయనను సర్పంచ్ల సంఘం ప్రెసిడెంట్ ఎన్నిక

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 17 (విజన్ ఆంధ్ర ): సర్పంచుల సంఘం ప్రెసిడెంట్గా మేజర్ గ్రామపంచాయతీ సారపాక ప్రెసిడెంట్ గుగులోత్ శివరాం నాయక్ ఎన్నిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అత్యధిక మెజార్టీ సాధించి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ మరియు కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్‌ను ఈరోజు భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి సర్పంచుల సంఘం సమావేశంలో ఆయనను సర్పంచ్ల సంఘం ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగింది

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో అంగరంగ వైభవంగా 56వ వార్షికోత్సవం

**- ముఖ్య అతిథి గా సర్పంచ్ మందా నాగరాజు**

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 17 (విజన్ ఆంధ్ర) : భూర్గంపాడు మండలం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 56వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మంద నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాల లో నాణ్యమైన విద్యను అందిస్తారని, విద్యతో పాటుగా సంప్రదాయాలను నేర్పుతూ మంచి జీవన శైలిని అందిస్తారని, ఇంత చిన్న వయసులో పిల్లలు చాలా చక్కని ప్రదర్శన చేసారని, పిల్లల కళా నపుణ్యం చూసిన తర్వాత నా మనసు కు ప్రశాంతతను ఇచ్చిందని, ఇకముందు నేను ఈ పాఠశాల కు వస్తూ ఉంటాను, పాఠశాల కు కావలసిన ఎటువంటి సహాయం అయిన చేస్తాను అని అన్నారు. విశిష్ట అతిథులు గా యన్ సి హెచ్. కృష్ణమాచార్యులు, చింతకింది కృష్ణమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ఎలగల కామేశ్వరరావు, బిజ్జం అశోక రెడ్డి, పాఠశాల కార్యదర్శి పొదిల పుల్లయ్య, కోశాధికారి పొదిలా హిమవంతు, విభాగ కార్యదర్శి పిల్లి రాజేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రవీణ్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజా శ్రీనివాస్, ప్రధాన ఆచార్య రెడ్డి నాగమల్లిశ్వరి, ఆచార్య బృందం, విద్యార్థి విద్యార్థులు, పోషకులు, హితేషుకులు, ప్రబంధ కారిని సభ్యులు అందరూ పాల్గొన్నారు

## నాచురల్ ఫామింగ్‌పై అవగాహన కార్యక్రమం



ముత్తారం,మార్చి 17(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలంలోని మైదశీబండ రైతు వేదికలో నేచురల్ ఫార్మింగ్,జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ రైతులను సహజ వ్యవసాయం వైపు మళ్లీ,ఖర్చులను తగ్గించుకొని భూమి సారాన్ని పెంచుకోవాలని తెలిపారు.

అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైదంబండ సర్పంచ్ శివ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి హారిక,సౌమ్య మచ్చుపేట్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలి

**బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 17 : మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని మొక్కజొన్న రైతులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా

మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఈరోజు నుండి మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మరియు మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీలు, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్ఫ్ ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారని అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందరాదని ఆ ప్రకటనలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## చౌటకూర్‌లో ఆడపిల్లల వివాహాలకు సర్పంచ్ రామ్‌రెడ్డి గెలుపు హామీలు నెరవేర్చారు

చౌటకూర్ మార్చి 17( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం గ్రామంలో ఆడపిల్లల వివాహాలకు సర్పంచ్ వారికల రామ్‌రెడ్డి ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేశారు. గురుకుల మానెమ్మ-బాలయ్య దంపతుల కూతురు మానసకు, కందుకూరు గ్రామానికి చెందిన సందీప్‌తో సోమవారం జరిగిన వివాహంలో సర్పంచ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరైన సర్పంచ్ వారికల రామ్‌రెడ్డి, వధువు కుటుంబ సభ్యులకు రూ. 11,000 చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్లల వివాహాలకు తన వంటు సహాయంగా రూ. 11,000 మొత్తం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాణి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల రామగౌడ్, గ్రామ అధ్యక్షుడు వర్కల రమేష్, వార్డు సభ్యులు గోరేవియా, అశోక్, కాంగ్రెస్ నాయకులు మొగులయ్య, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

మల్హార్, మార్చి 17 విజన్ ఆంధ్ర : షెడ్యూల్ కులాలకు ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మార్గదర్శకాలు జారీ చేశారు. ఈనెల 17 నుంచి 23వ తేదీ లోగా ఫ్ట్రిజూం:7/స్త్రశీఏఏఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వార్షికాదాయం రూ. లక్ష 50 వేలకు మించవద్దని తెలిపారు. ఆధార్, రేషన్, కులము, ఆదాయ ధ్రువీకరణతో మీసేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



# ముస్తాబాద్‌లో బీసీ నేత మెంగని మనోహర్‌కు ఘన సన్మానం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : తెలంగాణ బీసీ సాధికారిత సంఘం యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూతనంగా నియమితులైన మెంగని మనోహర్‌కు ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకుడు శీలం స్వామి మాట్లాడుతూ, మెంగని మనోహర్ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడిగా విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, బీసీల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాటం చేసిన నాయకుడని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాల్లో సేవలందించిన ఆయనకు ఈ బాధ్యతలు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అనంతరం మెంగని మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ బీసీ బిడ్డలను చైతన్యపరుస్తూ ముందుకు తీసుకెళ్లే క్రమంలో తనకు మరోసారి అవకాశం కల్పించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుద్దాల దేవయ్య, కొమ్మేట రాజు, భూక్య మధు నాయక్, బాలయ్య, పుట్ట చంద్రయ్య, వినయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మోహినికుంటలో నూతన దంపతులను ఆశీర్వదించిన గోపాల్ రావు



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో దప్పు శంకర్ -- నర్సవ్వ దంపతుల చిన్న కుమారుడు దప్పు లక్ష్మణ్ నూతన దంపతులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, గ్రామ పెద్దలు సుభాష్ రావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖసంతోషాలతో జీవితం సాగించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

కొత్తగూడెం మండల రిపోర్టర్ మార్చి 18(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ పంజాబ్ గడ్డలో మంగళవారం (17వ తేదీ) తాండ్ర నారాయణరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య మాట్లాడుతూ, వారి కుమారుడు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా కొత్తగూడెం నియోజకవర్గంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా తోఫాలు అందజేయడం అభినందనీయమన్నారు. కనీసం పండుగ రోజు అయినా ప్రతి కుటుంబం కడుపునిండా భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగుల్ మీరా, చంద్రగొండ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, ట్రస్ట్ సభ్యులు,ముస్లిం పెద్దలు,మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెద్ద రెడ్డిపేట గ్రామంలో మద్యం నిషేధం - గ్రామ సర్పంచ్



చౌటకూర్ మార్చి 17 ( విజన్ ఆంధ్ర ) :- పుల్కల్ మండలం లోని పెద్దారెడ్డిపేట గ్రామంలో మద్యం నిషేధించడానికి గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసింది అని గ్రామ సర్పంచ్ అనసూజా లింగయ్య అన్నారు. పెద్దారెడ్డి పేట్ గ్రామం లో తెలుగు నూతన సంవత్సరం అనగా ఉగాది పండగ పర్వదినం అయినా మరుసటి రోజునుండి ఎవరైనా మద్యం అమ్మితే వారికీ కఠినమైన జరిమానాలు విధించడం జరుగుతుందనీ అన్నారు. ఇలా చేస్తే మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టవచ్చు. పెద్దారెడ్డి పేట గ్రామం లో శాంతిభద్రతలను, కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది.
గ్రామంలో మద్యం నిషేధ తీర్మాన ప్రక్రియ గ్రామ సభ తీర్మానంలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులందరితో సభ నిర్వహించి, మద్యం నిషేధంపై తీర్మానం చేయాలి నిర్వహించి మద్యం విక్రయించినా వారికీ తాగినా జరిమానాలు మరియు కఠినమైన నియమాలు ఉంటాయని అన్నారు.
మన గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కోసం ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని అన్నారు. ఈ తీర్మానానికి చట్టబద్ధత కోసం స్థానిక పోలీసు మరియు ఎక్సైజ్ శాఖకు కూడా తెలియజేశామని
మద్యం రహిత గ్రామంగా మార్చడం ద్వారా కుటుంబాల్లో శాంతిని, ఆర్థిక పరిపుష్టిని పెంచవచ్చు అనే ఉద్దేశ్యం తో అందరి సమాఖ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం దానికి మన గ్రామ ప్రజలు కుమ్మరి అనసుజా-లింగయ్య అన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ సరఫరాలో పారదర్శకతకు ప్రాధాన్యం

**-- ప్రజలకు నిరంతర సేవలు అందించాలి..**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.**



మహాదేవపూర్ మార్చి 17 (విజన్ ఆంధ్ర ) ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా పారదర్శకంగా, నిరంతరంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లిలోని హెచ్‌పీ గ్యాస్, సింగరేణి కాలరీస్‌కు చెందిన గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, గ్యాస్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన వినియోగదారులకు సమయానికి గ్యాస్ సరఫరా అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పాటించాలని సూచిస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.
ఎల్పీజీ డీలర్లు వినియోగదారుల బుకింగ్ సీక్వెన్స్‌ను తప్పనిసరిగా పాటిస్తూ గ్యాస్ రీఫిల్స్‌ను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు.
జిల్లాలో గ్యాస్ కొరత ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మి కొందరు వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు.
ఈ తనిఖీ సందర్భంగా తనిఖీలో భాగంగా రోజువారీ బుకింగ్స్, డెలివరీస్, రీఫిల్ గ్యాస్ సరఫరా విధానాన్ని సమీక్షించారు. అదేవిధంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు, బుకింగ్స్, ఆయిల్ కంపెనీల నుంచి రావాల్సిన సరఫరాపై పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ రోజువారీ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ సరఫరా వ్యవస్థను సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఉప్పొంగిన.. కాళేశ్వరం గంగ -తుమ్మల వెంకట్ రెడ్డి

**-- కెసిఆర్ ముందు చూపుతో వేసవిలోనూ గోదావరి పరవళ్ళు**

**-- నిండుకుండల్లా చెరువులు**

**వలిగొండ మండలంలో**

**-- చెరువులకు నీళ్లు పెరిగిన భూగర్భ జలాలు**



యాదాద్రి మార్చి 17 వలిగొండ (విజన్ ఆంధ్ర) కరువు సమయానికి కాళేశ్వరం జలాలు యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చి చేరుతున్నాయి వేసవిలో సైతం చెరువులు జలకలను సంతరించుకున్నాయి యాసంగి సీజన్లో రైతులకు సాగునీటి సమస్య రాకుండా చూడాలన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం కల సహకారమైందనీ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దూర దృష్టి వల్ల వర్షాలు లేక ఎండిపోతున్న చెరువులోకి జరజర అంటూ గోదారమ్మ వచ్చి చేరుతుంది పంటలు సాగు చేస్తామన్న సంకల్పం రైతుల్లో కలుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం భువనగిరి నియోజకవర్గంలో వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలోని బునియాది గాని చెరువులోకి కాళేశ్వరం నుండి బస్వాపురం రిజర్వాయర్ ద్వారా గోదావరి నీళ్లతో చెరువు నిండిన సందర్భంగా బునియాది గాని చెరువు వద్ద తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ భువనగిరి తొలి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ సర్పంచులు పడమటి మమత నరేందర్ రెడ్డి ఆవుల నరసింహ బోడిగే లింగస్వామి టిఆర్ఎస్ టిఆర్ఎస్ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి పలుసం రమేష్ కొమిరెల్లి సంజీవరెడ్డి రామాహరి దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్ పంతంగి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

దౌల్తాబాద్,మార్చ్ 17(విజన్ ఆంధ్ర): మండల పరిధిలో మల్లేశం పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ మిర్గం రమేష్, మాజీ ఎంపీపీ ధార వరలక్ష్మి, మాజీ సర్పంచ ల ఫోరమ్ గౌరవ అధ్యక్షులు దార సత్యనారాయణ, స్థానిక ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు అనిత, స్వప్న రమేష్, గాదే కిరణ్ , జక్క యశోద, కౌడా నరేష్, సిబ్బంది నాగులు పరస రాజు కుమ్మరి భాస్కర్ మల్లేశం గౌడ్, గౌడ ఆంజనేయులు సాయిల మహేష్, కర్రె బాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ రైతన్న, బుద్ద రమేష్, ఉపసర్పంచి ఆది బాలకృష్ణ, చింతకింది అశోక్, ఏడలి స్వామి బాలకృష్ణ, పరస సంజీవ్ కురుమ సంజీవ్, కర్రే యాదగిరి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, చింతకింది మల్లేశం, ప్రవీణ్, దార భాను, దార కుమారస్వామి, కుమ్మరి రమేష్, కుమ్మరి కార్తీక్, జక్కకిషన్, ఎడెల్లిబాలయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి

మంచిర్యాల జిల్లా, మార్చి 17 విజన్ ఆంధ్ర : ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. మంగళవారం కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన ఆయన నర్సరీ, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని సూచించారు. మార్కెట్ ప్రాంత పరిశుభ్రతపై సూచనలు చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. అలాగే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి, ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో జహీరాబాద్ చివరి స్థానంలో

జహీరాబాద్ మార్చ్ 17 (విజన్ఆంధ్ర) : 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ఆస్తి పన్ను వసూళ్లలో జహీరాబాద్ మున్సిపాలిటీ అత్యల్ప స్థాయిలో నిలిచింది. మొత్తం రూ. 23.57 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం రూ. 5.82 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది. ఈ మేరకు 24.67 శాతం వసూళ్లతో చివరి స్థానంలో నిలిచింది. ఇంకా మిగిలిన 14 రోజుల్లో రూ. 17.75 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉండటం అధికారులకు సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఆస్తి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జైత్ రామ్ విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు పన్ను వసూళ్లు కీలకమని ఆయన పేర్కొన్నారు. పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

## వినతి పత్రానికి స్పందించిన తహసీల్దార్ ధ్రువ కుమార్

గ్రామాలలో కుల వివక్షత రూపుమాపాలని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇచ్చిన వినతి పత్రానికి స్పందించి మరుసటి రోజు మండలంలోని ఆచార్యుల గూడెం గ్రామంలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ధ్రువ కుమార్ పర్యటించారు.కొద్ది రోజుల క్రితం వేసిన శ్రీ కోదండరామాలయ అభివృద్ధి కమిటీ అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులను పిలిపించి

ఇరు వర్గాల వాదనలు అభిప్రాయాలు వింటున్న సమయంలో కొద్దిగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఈ విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేయడం జరిగింది.

ఈ కమిటీలో అన్ని కులాల వారికి ప్రాతినిధ్యం కల్పించి, దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని, ఆలయం కింద ఉన్న ఐదు ఎకరాల భూమిని దేవాదాశాఖ పరిధిలోకి తీసుకురావాలని గ్రామస్తులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. సమానత్వం లభించని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల ఆర్ ఐ సీతయ్య, సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రామారావు, బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ మేరుగా సైదా బాబు,రజక సంఘం నాయకులు పొరెల్లి మహేష్, గ్రామస్తులుబొడ్డుపల్లి సైదులు, సురేష్ రావులపెంట భాను, గట్టు వీరయ్య, బొడ్డుపల్లి పుల్లయ్య రావులపెంట వెంకటనారాయణ, చిన్నరామయ్య బొడ్డుపల్లి సురేష్,గండు వెంకన్న, మారోజు సైదాచారి, బొడ్డుపల్లి వంశీ, దాసరి వెంకన్న, అన్నదేవర శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిస్తే సహించేది లేదు: గుడిపాటి లక్ష్మీనరసింహ

**- ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రామ్ జీ పేరును తొలగించి మహాత్మా గాంధీ పేరును పునరుద్ధరించాలి**



చిట్యాల మార్చ్ 17(విజన్ ఆంధ్ర); ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ పేరుని తొలగించి చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో చిట్యాల మండలం చిన్న కాపర్తి, బోయగుబ్బ,తాళ్ల వెల్లంల గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి ఉద్యమ కార్యచరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేకేసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి పాల్గొని ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు అనంతరము మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పు చేయాలని దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వము ఇప్పటివరకు అందిస్తున్న నిధులను తగ్గిస్తూ 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రం నిధులు ఇవ్వాలని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు కార్మికుల హక్కులను దెబ్బతీయడానికి వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పనులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు ఈ చర్యలన్నీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్ర లో భాగం అని తెలిపారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పటికైనా విబిజిరామ్ జీ పేరును తొలగించి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,జిలానీ,మున్నా జాని,ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య, బోయగుబ్బ ఉప సర్పంచ్ బొమ్మగోని లింగస్వామి,చెరుకుపల్లి సైదులు, రఘు,పల్లపు,ప్రశాంత్,పొలిమేర దశరథ,వరికుప్పల చిరంజీవి,రూపని గణేష్,మెట్టు వెంకటేశం,రత్నారెడ్డి ఎట్టయ్య అంతటి రాము గురిజ గోపమ్మ,నకిరేకంటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని పరామర్శించిన మర్రి, సీనియర్ న్యాయవాదులు..



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 17) : హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకులు బండి కళాధర్ ను మంగళవారం సీనియర్ న్యాయవాదులు పరామర్శించి తల్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కరీంనగర్ జిల్లా మాజీ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది మర్రి వెంకటస్వామి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు బండి కళాధర్ మాతృమూర్తి బండి కనకమ్మ ఇటీవల మృతిచెందగా సమాచారం తెలుసుకున్న న్యాయవాదుల ఆధ్వర్యంలో కనకమ్మ కుమారుడైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కళాధర్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి కనకమ్మ మృతి గల కారణాలు అడిగి తెలుసుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినట్లు వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తెలంగాణ ఉద్యమకారుడు, ఎరడపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, సీనియర్ న్యాయవాది భోగం శంకర్ తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌కు యువ నేత సాయం



చేవెళ్ల,మార్చి 17 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు రామన్నగూడకు చెందిన యువ నాయకుడు నడిమొల్ల మహేందర్ తనవంతు సహాయంగా మంగళవారం రూ. 11,000 వేల ఆర్థిక సహాయం అందించారు. క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆయన ఈ సహాయాన్ని అందించగా, స్థానిక యువకులు, నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు స్థానికంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# విషాదంగా ముగిసిన ప్రయాణం...

## ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన అనురాధ

ములుగు, మార్చి 17 (విజన్ ఆంధ్ర): ములుగు మండలం కొక్కండ గ్రామానికి చెందిన ఒక కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురై, ఒక మహిళ మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అశేల్లి అనురాధ (40) తన కుటుంబ సభ్యులతో కలిసి మార్చి 16 సోమవారం రోజున అల్వాల్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్లి, అదే రోజు రాత్రి కారులో తిరుగు ప్రయాణం ప్రారంభించారు. కారును రిషికేష్ (21) నడుపుతున్నాడు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో వంటిమామిడి చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే, రోడ్డు పక్కనున్న కల్వర్టు కనిపించకపోవడంతో కారు అదుపుతప్పి ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతతో కారులో ఉన్న అందరికీ గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు అనురాధను పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మిగతా వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వి. రఘుపతి తెలిపారు.

## మంజీరా నదిలో కలుషిత నీటి వల్ల చేపల మృతి



చౌటకూర్ మార్చి 17( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని వెండికోల్ గ్రామ శివారులో మంజీరా నదిలో చేరిన కలుషిత నీటి వల్ల అనేక చేపలు మృతిచెందాయి. మంగళవారం ఈ ఘటన జరిగింది. నదిలో తేలిపోయిన చేపలు స్థానికుల దృష్టిని ఆకర్షించాయి. గ్రామ సర్పంచ్, గ్రామస్తులు, మత్స్యకార సంఘం సభ్యులు దగ్గరలో ఉన్న పరిశ్రమల నుంచి విష రసాయన పదార్థాలతో కూడిన కలుషిత నీరు నదిలోకి పోసివేస్తున్నారని ఆరోపించారు. ఈ కారణంగానే చేపలు మృత్యువాత చెందాయని వారు స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి, కలుషిత నీరు నదిలోకి చేరకుండా చర్యలు తీసుకోవాలి. చేపల మృతి మేరకు విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామవాసులు కోరారు. ఈ ఘటన పర్యావరణ సమస్యలపై ఆందోళన కలిగించింది.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ స్వరూప..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 17) ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొని పశువుల సంరక్షణ చేపట్టాలని గ్రామ సర్పంచ్ మోరె స్వరూప అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరం పట్నం మండలం, లింగాపూర్ గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి, పశువులకు గాలి,కుంటు, నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ సరూప ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పశువుల పెంపకం దారులు పశువుల పెంపకం కోసం ప్రత్యేక దృష్టి సారించి పశువుల సంరక్షణ చేపట్టి, పశు వైద్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువుల సంరక్షణ చేసి పాడి పశువుల ఎదుగుదలకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొలంగూర్ పశు వైద్యశాల వైద్య అధికారి వి మాధవరావు, సిబ్బంది, పాడి రైతులు, పశువుల పెంపకం దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఝరాసంగం మండలంలో కుక్క కాటు కేసులు పెరుగుదల

## - అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సూచన

జహీరాబాద్ మార్చి 17 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల పరిధిలో కుక్క కాటు కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి రమ్య సూచించారు. మార్చి 17 నాటికి మొత్తం 19 మంది కుక్క కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ తీసుకున్నట్లు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామాల్లో ఎవరైనా కుక్క కాటుకు గురైన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తక్షణమే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆమె తెలిపారు. సమయానికి చికిత్స తీసుకుంటే రేబీస్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. అలాగే, చిన్న గాయమైనా పెద్దగా భావించి వెంటనే వైద్య సలహా తీసుకోవాలని, ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి రమ్య కోరారు.

# ఉద్యాన పంటలపై అవగాహన శిక్షణ కార్యక్రమం

భూపాలపల్లి మార్చి 17 (విజన్ ఆంధ్ర ) : మంగళవారం రోజున కొత్తపల్లి గోరి మండలంలోని గాంధీనగర్ గ్రామ శివారులో ఉద్యాన పంటలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, సుధాకర్ డ్రిప్ కంపెనీ సహకారంతో వివిధ ఉద్యాన పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తు, అరటి పంటలో నాణ్యమైన టిష్యూ కల్చర్ మొక్కలను ఎంపిక చేసుకోవడం, సమయానికి ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ ,డ్రిప్ పద్ధతి ద్వారా నీరు అందించడం వల్ల మంచి దిగుబడి సాధించవచ్చు, మల్చింగ్ పద్ధతులు, పురుగు, వ్యాధి నియంత్రణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి . బొప్పాయి పంటలో సరైన రకం ఎంపిక, మొక్కల మధ్య దూరం పాటించడం, వైరస్ వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై, నీటి నిల్వలు, డ్రిప్ ద్వారా నీరు అందించడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడి ఇస్తాయి ఆయిల్ పామ్ పంటలో దీర్ఘకాలిక లాభదాయక పంటగా రైతులు దీన్ని సాగు చేయవచ్చని, సరైన నీటి నిర్వహణ, సమయానికి పోషకాలు అందించడం, ఇంటర్ క్రాపింగ్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని . డ్రిప్ సాగు పద్ధతితో నీటి ఆదా చేయడంతో పాటు మొక్కల పెరుగుదల మెరుగుపడుతుందని వివరించారు. అదనంగా, ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి కూడా రైతులకు వివరించి .



ముఖ్యంగా డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై సబ్సిడీలు, పండ్ల తోటల స్థాపనకు ఆర్థిక సహాయం, కూరగాయల మినీ కిట్లు, నర్సరీల ఏర్పాటు, ప్లాంటేషన్ అభివృద్ధి కార్యక్రమాలు వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ పథకాల ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణాధికారి సురేష్, సుధాకర్ కంపెనీ ప్రతినిధులు మహేష్, గాంధీనగర్ సర్పంచ్, ఉప సర్పంచ్, నిజాంపల్లి సర్పంచ్ మరియు రైతులు సదయ్య, రఘుపతి, కోటి, సింగతి రవి తదితరులు పాల్గొన్నారు.



# దారి ఉన్నా బస్సు లేదు

### ఆదివాసీ పల్లెల్లో రవాణా రోదన

### తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 'పల్లె వెలుగు' వెలిగేదెన్నడు ?

### 18 గ్రామాలు 3000 మంది జనాభా కానీ ఆర్టీసీ జాడ శూన్యం

చర్ల, మార్చి 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని గిరిజన పల్లెలు రవాణా సౌకర్యం లేక అంధకారంలో మగ్గుతున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లో సైతం బస్సు సర్వీసులు నడుస్తున్నాయని ప్రచారం జరుగుతున్నా, ప్రధాన రహదారికి చేరువలో ఉన్న మన తెలంగాణ పల్లెలకు మాత్రం ఆర్టీసీ బస్సు చేరువ కాలేకపోవడం విచారకరమని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు రహదారి ఉన్నా బస్సు సౌకర్యం లేదు అనీ ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తే అటు తెలంగాణలోని గ్రామాలతో పాటు, సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ గ్రామాల ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆదివాసీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

అనుసంధానమయ్యే ప్రధాన గ్రామాలు

తెలంగాణ ప్రాంతం లో పెద్ద బండి రేవ్, ములకనపల్లి, పులిగుండాల, కొండేవాయి, ఎర్రబోరు, కుర్నపల్లి, బోధనల్లి, చింతగుప్ప, కొరకట్లపాడు, బురుపాడు. గ్రామాల్లో నివసించే ఆదివాసీల ప్రయాణానికి ఆర్టిసి బస్సు ఎంతగానో తోడ్పడుతుంది, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాలు కుమ్ముడు తోగు, సింగనపల్లి, డోక్ పాడు, కరిగుండం, పైతులు కుంట, తుంగ వాగు, పాలుడు, ధరం పేట.ప్రయాణికుల సంఖ్య అధికం కానీ బస్సు సౌకర్యం శూన్యం, ఈ గ్రామాలలో సుమారు 3000 మంది ఆదివాసీల నివసిస్తున్నారు ఈ మార్గంలో ప్రతిరోజూ సుమారు 50 నుంచి 70 మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా కూలీలు, విద్యార్థులు, రోగులు సరైన రవాణా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు సౌకర్యం అద్భుతంగా ఉన్నప్పటికీ, ఆర్టీసీ యాజమాన్యం ఈ రూట్‌ను పట్టించుకోకపోవడం ఆదివాసీల పట్ల వివక్ష చూపడమే ఆదివాసీలు విమర్శిస్తున్నారు.

ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి

భద్రాచలం ఆర్టీసీ డిపో అధికారులు తక్షణమే స్పందించి, ఈ రింగ్ రోడ్డు మార్గంలో సర్వే నిర్వహించాలని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. దండకారణ్యంలోని మారుమూల ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నామని చెబుతున్న అధికారులు, నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ 18కి పైగా గ్రామాలను ఎందుకు విస్మరిస్తున్నారని ఇక్కడ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు, ఆదివాసీలకు సురక్షిత ప్రయాణం లభిస్తుందని ఆయన ఆదివాసులు గుర్తు చేస్తున్నారు

ఈ ప్రాంతాలన్నీ పూర్తిగా గిరిజన, ఆదివాసీలు నివసించే ఏజెన్సీ గ్రామాలు. ఇక్కడి రోడ్డు మార్గం బస్సు ప్రయాణానికి అన్ని విధాలా అనుకూలంగా ఉన్నప్పటికీ, అధికారులు ఈ రూట్ పై దృష్టి పెట్టకపోవడం విచారకరం. భద్రాచలం డిపో అధికారులు ఒకసారి ఈ మార్గంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, 'పల్లె వెలుగు' బస్సులను ఏర్పాటు చేస్తే వేలమందికి ప్రయాణ ఇక్కట్లు తప్పుతాయి. అభివృద్ధి అంటే కేవలం నగరాల్లోనే కాదు, అట్టడుగున ఉన్న పల్లెలకు మౌలిక వసతులు అందడమే నిజమైన అభివృద్ధి. బస్సు సౌకర్యం కల్పిస్తే విద్య, వైద్యం మరియు ఉపాధి పరంగా ఈ ప్రాంతం మరింత పుంజుకుంటుంది, తక్షణమే భద్రాచలం నుంచి పులిగుండాల, కుర్నపల్లి, ఆర్ కొత్తగూడెం,మీదుగా చర్ల మార్గంలో బస్సు సర్వీసులను ప్రారంభించి, ఆదివాసీల చిరకాల వాంఛను తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతు న్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మారుమూల పల్లెలకు రవాణా సౌకర్యం కల్పించాలని సంకల్పిస్తున్న వేళ, ఈ సరిహద్దు గ్రామాల విన్నపాన్ని ఆర్టీసీ మన్నిస్తుందో లేదో వేచి చూడాలి.

:: మా గ్రామాలలో ఆదివాసీలు బస్సు రాక కోసం ఎదురుచూస్తున్నారు, ఈ గ్రామాలు నిత్యం ఆదివాసీలు ప్రయాణం చేసే మార్గం మాకు బస్సు సౌకర్యం కల్పిస్తే మేము ఆర్టీసీ అధికారులకు ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



రోడి చలపతిరావు, మాజీ సర్పంచ్ పులిగుండాల గ్రామం